# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్లు, విద్యావంతులు, నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీల్లో ఒక్కదాన్నీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధతపై శుక్రవారం తెలంగాణభవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన భారాస ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో కేటీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించి నేతలకు దిశానిర్దేశం చేశారు.

**కుప్పకూలిన సహకార వ్యవస్థ: కేటీఆర్**

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార వ్యవస్థ కుప్పకూలిందని కేటీఆర్ విమర్శించారు. కొండూరు రవీందర్‌రావు, నల్లవెల్లి అశోక్ నేతృత్వంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధుల బృందంతో - మిగతా 7లో...

పెన్ పవర్

తెలంగాణ రౌండప్




# నకిలీ యుఎల్‌సి లేఖలతో..! అక్రమ రిజిస్ట్రేషన్‌లు..!

- రూ.6 లక్షలకు బేరం..! 2 నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలు తయారీ..
- ప్రభుత్వ పత్రాలుగా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడి.
- రెండు సేల్ డీడ్లు నకిలీ లేఖల ఆధారంగా 2026 జూన్ 4న రిజిస్ట్రేషన్లు..!
- 17 కీలక పత్రాలు స్వాధీనం, 5 స్టాంపులు, 5 స్టాంప్ ప్యాడ్లు, 3 మొబైల్ ఫోన్లు సీజ్..
- మరిన్ని అక్రమాలపై ఆరా తీస్తున్న పోలీసులు.. మరికొందరి ప్రమేయంపై దర్యాప్తు..
- జీడిమెట్ల సర్వే నెంబర్లు 192, 193లోని ప్లాట్లకు సంబంధించి అక్రమాలు..!
- యుఎల్‌సి క్లియరెన్స్‌పై భూ యజమానులను నమ్మించినట్లు పోలీసుల వెల్లడి..

-4లో

సూరారం పోలీస్ స్టేషన్‌లో ముగ్గురిపై కేసు నమోదు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు..





# మూసీ రివర్‌ఫ్రంట్‌కు గ్లోబల్ టెండర్లు..

## రూ.7,345 కోట్లతో అభివృద్ధి పనులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. తొలి దశలో భాగంగా రెండు జోన్లలో 19.05 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనుల కోసం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) టెండర్లను ఆహ్వానించింది. ఈ రెండు ప్యాకేజీలకు కలిపి సుమారు రూ.7,345 కోట్ల వ్యయం అంచనా వేశారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నిబంధనల ప్రకారం అంతర్జాతీయ స్థాయిలో టెండర్ల ప్రక్రియ చేపట్టారు.

**రెండు జోన్లలో అభివృద్ధి పనులు**

జోన్-1ఏలో 7.53 కిలోమీటర్లు: హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఈ జోన్‌లో సుమారు రూ.3,232.01 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నారు. నదీ ప్రక్షాళన, పూడిక తొలగింపు, వరద నియంత్రణ, రిటైనింగ్ వాల్స్, కరకట్టలు, రహదారులు, వంతెనలు, డ్రైనేజీ వ్యవస్థలు, ట్రంక్ సీవర్ పైప్‌లైన్లు, రబ్బర్ డ్యామ్‌ల నిర్మాణం ఇందులో భాగంగా ఉన్నాయి. జోన్-1బీలో 11.52 కిలోమీటర్లు: ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఈ జోన్‌లో సుమారు రూ.4,113.11 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. వరద ముప్పును తగ్గించడంతోపాటు నదీ పరివాహక ప్రాంతంలో రవాణా, మురుగునీటి నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు.

- మిగతా 7లో...



# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి..!

అధికారులకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఆదేశాలు..



- తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన..
- శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరు..
- ఎల్‌నినో ముప్పుపై అప్రమత్తం.. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు..!
- వర్షాభావానికి ముందే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన..!
- పశువులకు పశుగ్రాసం, తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్న వికాస్ రాజ్..
- భూగర్భజలాల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం..
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్..!

-6లో

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ చుట్టూ అధికారుల ఆటపాటలతో స్టెప్పులు..




# తీరొక్క పూల సోయగం.. బతుకమ్మ సంబరాల వైభవం..!

- ఆటపాటలతో మారుమోగిన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం..
- తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ వేడుకలు..
- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు..!
- తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..
- బతుకమ్మ పాటలు, సాంప్రదాయ నృత్యాలతో మారుమోగిన కలెక్టరేట్ ప్రాంగణం..!
- వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది..!
- ప్రకృతి పరిరక్షణకు ప్రతీక బతుకమ్మ పండుగ: జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక..
- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు, మహిళల ఐక్యతకు ప్రతిబింబంగా బతుకమ్మ వేడుకలు..

-5లో




# నకిలీ యుఎల్‌సి లేఖలతో..!
# అక్రమ రిజిస్ట్రేషన్‌లు..!

- రూ.6 లక్షలకు బేరం..! 2 నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలు తయారీ..
- ప్రభుత్వ పత్రాలుగా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడి.
- రెండు సేల్ డీడ్లు నకిలీ లేఖల ఆధారంగా 2026 జూన్ 4న రిజిస్ట్రేషన్లు..!
- 17 కీలక పత్రాలు స్వాధీనం, 5 స్టాంపులు, 5 స్టాంప్ ప్యాడ్లు, 3 మొబైల్ ఫోన్లు సీజ్..
- మరిన్ని అక్రమాలపై ఆరా తీస్తున్న పోలీసులు.. మరికొందరి ప్రమేయంపై దర్యాప్తు..
- జీడిమెట్ల సర్వే నెంబర్లు 192, 193లోని ప్లాట్లకు సంబంధించి అక్రమాలు..!
- యుఎల్‌సి క్లియరెన్స్‌పై భూ యజమానులను నమ్మించినట్లు పోలీసుల వెల్లడి..





సూరారం పోలీస్ స్టేషన్‌లో ముగ్గురిపై కేసు నమోదు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు..



**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 16:** ప్రభుత్వ అధికారుల నుంచి జారీ కావాల్సిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యుఎల్‌సి) క్లియరెన్స్ పత్రాలను నకిలీలు సృష్టించి, వాటి ఆధారంగా ప్లాట్‌లను అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించిన వ్యవహారంలో సూరారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా.. పోలీసుల దర్యాప్తులో సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి.. నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖల తయారీలో అధికారుల సంతకాల వ్యవహారం, డబ్బు వసూళ్లు, లావాదేవీలపై దర్యాప్తు వేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.. ఈ కేసులో రూ.6 లక్షలు తీసుకుని రెండు నకిలీ క్లియరెన్స్ లేఖలను తయారు చేసి అందించినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు.. ప్రభుత్వ పత్రాలు ఫోర్జరీ వ్యవహారంలో మరిన్ని ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగాయా..? ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది..? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది..

## పోలీసుల దర్యాప్తులో ముగ్గురు నింధితులు..

ఎ-1 జాదవ్ సుధాకర్ (39): సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా, రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్ నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలను తయారు చేయించడంలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు.. అదేవిధంగా నిందితులకు పత్రాలు అందించడం, ఈ వ్యవహారంలో డబ్బులు తీసుకోవడంపై ఆరోపణలు ఉన్నాయి. ఇతను ఐడీఏ జీడిమెట్లలోని సుభాష్ నగర్ కాలనీలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు..

ఎ-2. నారాయణదాసు శివాచారి అలియాస్ శివ (57): స్వయం ఉపాధి పొందుతున్న శివ ప్రభుత్వ అధికారుల సంతకాల ఫోర్జరీ,నకిలీ స్టాంపు ముద్రలను తయారు చేయించి, నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలను తయారు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.. హెచ్ఏఎల్ కాలనీ పరిధిలో నివసిస్తున్న ఇతని స్వగ్రామం వనపర్తి జిల్లా చీమలగుంటపల్లిగా పోలీసులు పేర్కొన్నారు..

ఎ-3. చిట్టిమిల్ల బాలరాం (64): రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న బాలరాం, యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలు ఇప్పిస్తానని నమ్మించడం, సంబంధిత లావాదేవీలను సమన్వయం చేయడం, డబ్బు వసూలు చేయడంలో కీలకపాత్ర పోషించినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఇతను సుచిత్రలోని దుర్గా ఎస్టేట్ పరిధిలో నివసిస్తున్నట్లు వివరించారు..

## మరిన్ని రిజిస్ట్రేషన్లపైనా దర్యాప్తు..!

ఈ కేసు కేవలం రెండు సేల్ డీడ్ల రిజిస్ట్రేషన్‌కే పరిమితమైందా..? లేక ఇదే తరహాలో మరిన్ని ఆస్తులకు నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలు ఉపయోగించారా..? అనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. స్వాధీనం చేసుకున్న ఇతర పత్రాల్లో మరిన్ని నకిలీ క్లియరెన్స్ లేఖలకు సంబంధించిన ఆధారాలు ఏమైనా ఉన్నాయా, వాటిని ఎవరు తయారు చేశారు, ఎవరికి అందించారు, వాటి ఆధారంగా మరిన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయా అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది.. ఈ కేసులో జఠీ.చీశీ. 616/2026 కింద భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 318(4), 338, 336(3), 337, 340(2), 3(5), 61(2), అలాగే రిజిస్ట్రేషన్ చట్టం, 1908లోని సెక్షన్ 82 ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు..

కుత్బుల్లాపూర్
జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్
పర్యవేక్షణలో, అడిషనల్ డీసీపీ పురుషోత్తం

## ఉన్నతాధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు.!

సూచనల మేరకు, కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ ఏ.సి. బాలగంగి రెడ్డి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు కొనసాగుతోంది.
ఈ కేసులో సమర్థవంతంగా విధులు నిర్వహించిన సూరారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కె. బాలరాజు, ఎస్ఐ ఏ. కృష్ణ, ఏఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్, మహిళా కానిస్టేబుల్ రాధలను ఉన్నతాధికారులు అభినందించినట్లు పోలీసులు పేర్కొన్నారు..

## నకిలీ లేఖలతో రెండు సేల్ డీడ్లు.!

పోలీసుల దర్యాప్తు ప్రకారం, 2026 ఏప్రిల్ 22 తేదీతో ఉన్నట్లుగా చూపించిన G/A6/191/2026, G/A6/192/2026 నెంబర్లతో రెండు నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలు తయారు చేసి, సంబంధిత లేఖలను ఉపయోగించి 2026 జూన్ 4న రెండు సేల్ డీడ్లు రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.. యుఎల్‌సి క్లియరెన్స్ కోసం, ఇబ్బందులు ఎదుర్కొంటున్న అమాయకులను ఆసరాగా తీసుకుని, క్లియరెన్స్ సర్టిఫికేట్‌లు ఇప్పిస్తామంటూ మోసపూరిత మాటలతో జన్మించినట్లు, పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులు పరస్పర సమన్వయంతో వ్యవహరించి, నకిలీ పత్రాలను సిద్ధం చేయడం నుంచి వాటిని సంబంధిత వ్యక్తులకు అందించడం వరకు వివిధ స్థాయిల్లో కీలక పాత్ర పోషించినట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు..

ఈ రెండు క్లియరెన్స్ లేఖలకి సంబంధించి, రూ.6 లక్షలు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.. అయితే, మొత్తం నగదు ఎవరెవరికి ఎంత ముట్టింది, ఈ లావాదేవీల్లో మరెవరైనా మధ్యవర్తులు ఉన్నారా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది..

## ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన వ్యవహారం.!

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సూరారం పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి చెందిన జూనియర్ సబ్‌రిజిస్ట్రార్-I పి. మధుబాబు 2026 ఆగస్టు 24న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.. పోలీసుల పత్రికా ప్రకటన ప్రకారం, జీడిమెట్ల గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 192, 193లో ఉన్న ప్లాట్లకు సంబంధించి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (అర్బన్ ల్యాండ్ సీలింగ్) జారీ చేసినట్లుగా చూపిస్తూ రెండు నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించారు.. అయితే, ఆ లేఖలు సంబంధిత ప్రభుత్వ అధికారులచే జారీ చేసిన అసలైన పత్రాలు కావని గుర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.. దీంతో నకిలీ పత్రాల ఆధారంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగిన అంశం వెలుగులోకి వచ్చింది..



## నకిలీ పత్రాలు, స్టాంపులు స్వాధీనం..!

కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుంచి కీలకమైన పత్రాలు, వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో నకిలీ యుఎల్‌సి క్లియరెన్స్ లేఖలకు సంబంధించిన 17 పత్రాలు, యుఎల్‌సి అధికారిక ముద్రలుగా చూపించే రబ్బరు స్టాంపులు సహా మొత్తం 5 స్టాంపులు, 5 స్టాంప్‌ప్యాడ్లు, ఒక గ్రీన్ పెన్, ఇతర నకిలీ క్లియరెన్స్ లేఖలకు సంబంధించిన పత్రాలు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.. స్వాధీనం చేసుకున్న పత్రాలు, స్టాంపులు, మొబైల్ ఫోన్లను పరిశీలిస్తూ, నకిలీ లేఖల తయారీకి ఉపయోగించిన పద్ధతులు, వాటి వెనుక ఉన్న నెట్‌వర్క్, ఇతర లావాదేవీల వివరాలను పోలీసులు విశ్లేషిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ చుట్టూ అధికారుల ఆటపాటలతో స్టెప్పులు..






# తీరొక్క పూల సోయగం..

# బతుకమ్మ సంబరాల వైభవం..!

- ఆటపాటలతో మారుమోగిన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం..
- తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ వేడుకలు..
- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు..!
- తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..
- బతుకమ్మ పాటలు, సాంప్రదాయ నృత్యాలతో మారుమోగిన కలెక్టరేట్ ప్రాంగణం..!
- వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది..!
- ప్రకృతి పరిరక్షణకు ప్రతీక బతుకమ్మ పండుగ: జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక..
- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు, మహిళల ఐక్యతకు ప్రతిబింబంగా బతుకమ్మ వేడుకలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 16:** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న విడదీయలేని అనుబంధాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ సంబరాలు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగాయి. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు.. వాటి చుట్టూ మహిళా అధికారుల ఆటపాటలు.. తెలంగాణ జానపద గీతాల నడుమ ఉత్సాహంగా సాగిన వేడుకలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.. తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకలు తెలంగాణ మహిళల సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. ప్రకృతిలో సహజంగా లభించే గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయబద్ధంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళా అధికారులు వలయంగా చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, అడుగులు కలుపుతూ స్టెప్పులేసి సందడి చేశారు. సాంప్రదాయ గీతాలు, నృత్యాలతో వేడుకల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది..

## ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగ బతుకమ్మ..

బతుకమ్మ కేవలం ఆటపాటల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతిని ఆరాధిస్తూ, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పే విశిష్టమైన పండుగ. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి వాటిని అందంగా పేర్చి బతుకమ్మగా కొలవడం, అనంతరం ఆ పూలను నీటిలో నిమజ్జనం చేయడం ఈ పండుగలోని ప్రత్యేకత. ప్రకృతిలోని పూల సౌందర్యాన్ని, జీవవైవిధ్యాన్ని గౌరవిస్తూ పర్యావరణంతో మమేకమై జీవించాలనే సందేశాన్ని బతుకమ్మ అందిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక పేర్కొన్నారు.

తెలంగాణ ఆచార వ్యవహారాలు, జానపద కళలు, మహిళల సామూహిక భాగస్వామ్యం, ప్రకృతి పట్ల గౌరవం.. ఇలా అనేక ప్రత్యేకతల సమాహారమే బతుకమ్మ పండుగ అని ఆమె వివరించారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ద్వారా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ వారసత్వాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు..

## పలు శాఖల సమన్వయంతో వేడుకలు..

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో చీఫ్ ప్లానింగ్, జిల్లా విద్యాశాఖ, జిల్లా సహకార శాఖ, ఐసీడీఎస్, డీఐఈఓ, ఆర్‌అండ్‌బీ, జిల్లా సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.. ఆయా శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మలను సాంప్రదాయబద్ధంగా నిష్టతో బతుకమ్మను అలంకరించి వేడుకలను నిర్వహించారు.. వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు ఒకేచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విధి నిర్వహణలో నిత్యం నిమగ్నమయ్యే అధికారులు, సిబ్బంది తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబించే ఈ వేడుకల్లో భాగస్వాములై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు..

## తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా బతుకమ్మ..

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి సాంప్రదాయ వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చి సామూహికంగా పూజించడం, పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలను ఒకచోట చేర్చి సామాజిక ఐక్యతను పెంపొందించే బతుకమ్మ, తెలంగాణ ఖ్యాతిని గుర్తింపును ప్రపంచానికి చాటిచెబుతోంది.. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన బతుకమ్మ వేడుకలు సైతం ఈ స్ఫూర్తిని ప్రతిబింబించాయి. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళా అధికారుల ఆటపాటలు, తెలంగాణ జానపద గీతాల సందడి మధ్య వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. సాంప్రదాయాలను కాపాడుతూ, ప్రకృతిని గౌరవిస్తూ, తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని భావితరాలకు అందించాలనే సందేశంతో జిల్లా కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు పండుగను చాటిచెప్పాయి.



బతుకమ్మను నిమజ్జనం చేసే క్రమంలో మంగళ హారతి ఇస్తున్న దృశ్యం..





# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి..!



స్పెషల్ చీఫ్ సెక్రటరీ
వికాస్ రాజ్..

## అధికారులకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఆదేశాలు..

- తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన..
- శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరు..
- ఎల్‌నినో ముప్పుపై అప్రమత్తం.. తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు..!
- వర్షాభావానికి ముందే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన..!
- పశువులకు పశుగ్రాసం, తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్న వికాస్ రాజ్..
- భూగర్భజలాల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం..
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్..!



మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 16:: ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు.. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, నీటి వనరుల లభ్యత తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో వికాస్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, టీజీపీసీడీఎల్ చైర్మన్ జితీష్ వి.పాటిల్ పాల్గొన్నారు.తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, వ్యవసాయం, ఉద్యానవనాలు, విద్యుత్, నీటిపారుదల, పశుసంవర్థక రంగాలపై ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు.. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో వర్షపాతం తగ్గే అవకాశాలు, నీటి లభ్యతలో ఏర్పడే మార్పులను దృష్టిలో ఉంచుకొని శాఖలవారీగా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచనలు చేశారు.. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నీటి వృథాను అరికట్టే చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు..

### రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి..!

ఎల్‌నినో ప్రభావం వ్యవసాయ రంగంపై ఎలా ఉండబోతోందో అంచనా వేసి, రైతులకు ముందస్తు సూచనలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వర్షపాతం, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని సాగు ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటి లభ్యత తక్కువగా ఉండే పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.. వేసవిలో పశువులకు పశుగ్రాసం, తాగునీటి కొరత ఏర్పడకుండా పశుసంవర్థక శాఖ అధికారులు తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, అందుబాటులో ఉన్న జల వనరుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు..



### విద్యుత్ పొదుపు, నీటి సంరక్షణకు ప్రాధాన్యత..

విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వికాస్ రాజ్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.. జిల్లాల్లో తలెత్తే సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించాలని స్పష్టం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజల్ అహ్మద్, ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి మండపాలను దర్శించుకున్న కళ్లెం నవజీవన్ రెడ్డి





**ఎల్బీనగర్, పెన్ పవర్, అక్టోబర్ 16:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైకోర్టు కాలనీ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ, భూలక్ష్మి నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని నవజీవన్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులతో మాట్లాడి వేడుకల నిర్వహణ వివరాలను తెలుసుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మర్రి మధుసూధన్ రెడ్డి, కళ్లెం వార్షిక్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవిందాచారి, శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇట్టబోయిన నర్సింహ, నాయకులు లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, అరుణ్, బీజేవైఎం నాయకులు రీతిక్, ప్రణవ్, రోహన్‌తో పాటు స్థానిక నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా దుస్తులు పంపిణీ

- గ్రామ సర్పంచ్ శిల్ప ప్రేమాకర్, ఉపసర్పంచ్ పావని జంగారెడ్డి



గ్రామపంచాయతీ సిబ్బందికి వస్తువులు పంపిణీ చేసిన సర్పంచ్ సన్నాయిల శిల్పా ప్రేమకర్

**ఇబ్రహీంపట్నం, పెన్ పవర్ (అక్టోబర్ 16):** దసరా పండుగను పురస్కరించుకుని ముకునూరు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులను గ్రామ సర్పంచ్ శిల్ప ప్రేమాకర్, ఉపసర్పంచ్ పావని జంగారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలతో పాటు పంచాయతీ సిబ్బందికి ఎల్లపుడు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు యంజాల కిరణ్ కుమార్, పుట్ట మానస, రాజ్ కుమార్, గోరింకల శ్రీనివాస్, పులి శివకుమార్, గ్రామపంచాయతీ కారోబార్ ఎండీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, పెన్ పవర్ అక్టోబర్ 16:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాంచందర్, కార్యనిర్వహణాధికారి స్నేహలత ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి, అమ్మవారి దర్శనం, పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట మహేష్ యాదవ్, మధుసాగర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

-3 పేజి తరువాయి

శుక్రవారం కేటీఆర్‌తో సమావేశమైంది. రాష్ట్రంలోని సహకార సంఘాలు, సహకార బ్యాంకులకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సంఘాల ప్రతినిధులు కేటీఆర్‌ను కోరారు. ఈ అంశంపై తమ పార్టీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

**'స్టార్టప్ వ్యవస్థకు రుటూర్ మరింతగా తోడ్పడాలి'**

వరంగల్ కేంద్రంగా రూపుదిద్దుకున్న స్వదేశీ మొబిలిటీ ప్లాట్‌ఫామ్ 'రుటూర్'ను కేటీఆర్ శుక్రవారం తెలంగాణభవన్‌లో ప్రారంభించారు. సాంకేతికత, ఆవిష్కరణలతో నిత్య ప్రయాణాలను మరింత మెరుగుపరచడం, ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్లాట్‌ఫామ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అశోక్ స్థాపించిన రుటూర్ సంస్థలో నిఖిల్ సీఈఓగా, క్రాంతి సీఓఓగా, అక్షయ్ సీఎఫ్ఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రుటూర్ బృందానికి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మొబిలిటీ రంగంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు.. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ వ్యవస్థకు రుటూర్ మరింతగా తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.

# మూసీ రివర్‌ఫ్రంట్‌కు గ్లోబల్ టెండర్లు.. రూ.7,345 కోట్లతో అభివృద్ధి పనులు!

-3 పేజి తరువాయి

**ఔటర్ రింగ్ రోడ్డుపై రెండు ఐకానిక్ బ్రిడ్జిలు**

ప్రాజెక్టులో భాగంగా జోన్-1ఏ పరిధిలో రాజేంద్రనగర్ టోల్ ప్లాజా సమీపంలో ఐకానిక్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. భారీ వర్షాల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా ఈ నిర్మాణం ఉపయోగపడనుంది. జోన్-1బీలో నార్సింగి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఔటర్ రింగ్ రోడ్డుపై ఐకానిక్ కేబుల్-స్టేడ్ బ్రిడ్జిని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. అక్కడ ప్రస్తుతం ఉన్న లోలెవల్ బ్రిడ్జిని తొలగించి కొత్త వంతెన నిర్మించనున్నారు.

**ఐదేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు**

ఈ పనులను ఈపీసీ టర్న్‌కీ లేదా డిజైన్ అండ్ బిల్డ్ విధానంలో చేపట్టనున్నారు. ఎంపికైన కాంట్రాక్టు సంస్థ ప్రాజెక్టు రూపకల్పన నుంచి నిర్మాణం పూర్తి చేసే వరకు బాధ్యత వహించాలి. పనులు పూర్తయ్యాక ఐదేళ్లపాటు ఆపరేషన్, నిర్వహణ బాధ్యతలను కూడా నిర్వర్తించాల్సి ఉంటుంది.

**నవంబర్ 26 వరకు టెండర్ల దాఖలు**

ఏడీబీ నిబంధనల ప్రకారం టెండర్లకు సాధారణం కంటే ఎక్కువ గడువు కల్పించారు. అధికారిక నోటిఫికేషన్ ప్రకారం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 26 సాయంత్రం 5 గంటల వరకు బిడ్లు సమర్పించేందుకు అవకాశం ఉంది. అంతర్జాతీయ టెండర్ల ద్వారా అర్హత కలిగిన నిర్మాణ సంస్థలను ఎంపిక చేసి, నిబంధనల ప్రకారం తదుపరి ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

# ఉస్మానియా.. ఎందుకీ కష్టాలు

**హైదరాబాద్ అక్టోబరు 16 పెన్ పవర్:**
హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ఉస్మానియా ఆసుపత్రి పేరుకు పెద్దాసుపత్రి అయినా లోపల పరిస్థితులు పూర్తిగా దారుణంగా మారాయి. రోజువారీ వైద్యం కోసం వేలాది మంది రోగులు వస్తున్నప్పటికీ కనీస వసతులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఎక్స్ రే తీయాలన్నా యంత్రాలు పనిచేయక రోగులు తమ స్మార్ట్ ఫోన్లలో ఫొటోలు తీసుకుని వైద్యులకు పంపాల్సిన దుస్థితి నెలకొంది. మూలపడిన సీటీ స్కాన్ యంత్రాలు రోగుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. 15 సంవత్సరాల క్రితం ఉన్న సౌకర్యాలు కూడా నేడు కరువయ్యాయి. ఉచిత వైద్యం అందే ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం కోల్పోయి రోగులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డాక్టర్లే స్వయంగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనలు చేపట్టాల్సి వస్తోందంటే అక్కడి సమస్యల తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఆరోగ్యశ్రీ నిధులు సకాలంలో విడుదల కాకపోవడం, సప్లయర్లు మందుల సరఫరా నిలిపివేయడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. రూ.600 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నట్లు సమాచారం.ఉస్మానియా ఆసుపత్రిలో కార్డియాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ వంటి 18 రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు ఉన్నా గుండె జబ్బుతో వచ్చేవారికి స్టెంట్ వేసే నాథుడు లేడు. ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగి ఏకంగా నాలుగేళ్లు దాటిపోవడం అక్కడి అత్యంత దయనీయ పరిస్థితిని కళ్లకు కడుతోంది. క్యాథ్ ల్యాబ్ పనిచేయకపోవడం వల్ల అత్యవసర సమయాల్లో నిమ్స్ ఆసుపత్రికి రోగులను రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనస్తీషియా విభాగంలో కీలక పరికరాలు లేవు. ఆర్థోపెడిక్ సర్జరీలకు అవసరమైన ఇంప్లాంట్లు రావడం లేదు. చివరికి కుట్లు వేసేందుకు ఉపయోగించే నీడిల్స్ సూచర్ మెటీరియల్స్ కూడా అందుబాటులో లేవని వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే బైపాస్ యంత్రానికి కనీసం బ్యాటరీ బ్యాకప్ కూడా లేదు. ఈ సమస్యల కారణంగా వైద్య విద్యార్థుల శిక్షణ కూడా తీవ్రంగా దెబ్బతింటున్నది. ఆపరేషన్ థియేటర్లలో సౌకర్యాలు లేకపోవడంతో శస్త్రచికిత్సలు అర్ధంతరంగా ఆగిపోతున్నాయి.ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం దాతలు దొరికినా సర్జరీ చేసేందుకు అవసరమైన పరికరాల కొరత వేధిస్తోంది. ఐదు నెలలుగా లివర్ మార్పిడి కోసం తిరుగుతున్న చిన్నారి పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. అనుమతులు అన్నీ లభించినా మందులు లేవనే సాకుతో వైద్యం ఆలస్యం అవుతోంది. ప్రైవేట్ ఆసుపత్రులలో లక్షలాది రూపాయలు ఖర్చు చేయలేక మధ్యతరగతి పేద ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆసుపత్రికి అవసరమైన మందులు సర్జికల్స్ సప్లై చేసేందుకు ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ నిరాకరించింది. ఒక్క ఉస్మానియా ఆసుపత్రి నుంచి మాత్రమే సుమారు రూ.35 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని సప్లయర్లు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీ నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని వారు వాపోతున్నారు. పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే మళ్లీ సరఫరా ప్రారంభిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఈ నిధుల కొరత కారణంగా అన్ని రకాల వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి.తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా అందాల్సిన మందుల సరఫరా కూడా నిలిచిపోయింది. ఉస్మానియా మాత్రమే కాకుండా అనుబంధంగా ఉన్న ఎమ్ఎన్‌జే, పేట్లబురుజు మెటర్నిటీ, నీలోఫర్ ఆసుపత్రులలో కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. వైద్య విద్యార్థులు పీజీ సీట్లు సాధించి ఇలాంటి పెద్దాసుపత్రికి వచ్చినా సరైన రోగుల శస్త్రచికిత్సలు నేర్చుకోలేకపోతున్నారు. వైద్య పరికరాలు రిపేర్ చేయించే నాథుడు లేకపోవడంతో లక్షలాది మంది రోగుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. అధికారులు ప్రభుత్వ పెద్దలు స్పందించి పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అంతా కోరుతున్నారు. బకాయిలన్నీ చెల్లించి సప్లయర్లు మళ్లీ ముందుకు వస్తేనే ఆసుపత్రి గాడిన పడుతుంది. లేకపోతే నిరుపేదలకు వైద్యం అందడం అసాధ్యంగా మారుతుంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే రోజు ఎప్పుడ వస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఉస్మానియా ఆసుపత్రిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైద్య పరికరాల కొనుగోలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. మూలనపడిన యంత్రాలను వెంటనే బాగు చేయించి అందుబాటులోకి తీసుకురావాలి. సప్లయర్లతో చర్చలు జరిపి బకాయిల సమస్యను పరిష్కరించాలి. అత్యవసర మందులు సర్జికల్స్ కొరత లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి. అప్పుడే రోగులకు మెరుగైన వైద్యం అందుతుంది. లేదంటే పెద్దాసుపత్రిలో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంటుంది. వైద్యులు రోడ్డెక్కి నిరసన తెలపాల్సిన దుస్థితి పోయి ప్రశాంతంగా వైద్యం అందించే వాతావరణం కల్పించాలి. అనుబంధ ఆసుపత్రుల పరిస్థితిని కూడా మెరుగుపరచాలి. యువతకు సరైన శిక్షణ అందేలా చూడాలి. ప్రభుత్వ స్పందనపైనే ఉస్మానియా భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# లిక్కర్ గ్యాంగ్‌కు నిద్ర లేకుండా చేస్తున్న రజత్ భార్గవ

**హైదరాబాద్ అక్టోబరు 16 పెన్ పవర్:**
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,500 కోట్ల లిక్కర్ కుంభకోణం కేసులో దిగ్భ్రాంతికర నిజాలు బయటపడ్డాయి. అప్పట్లో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ విజయవాడ మేజిస్ట్రేట్ కోర్టు ముందు సెక్షన్ 164 కింద న్యాయమూర్తికి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో సమర్పించిన ఆధారాలు ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారుల గుట్టును రట్టు చేశాయి. లిక్కర్ దందా మొత్తం నాటి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే పకడ్బందీ కుట్ర ప్రకారం సాగిందని ఆయన వెల్లడించిన నిజాలు పాత పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. 2022 ఏప్రిల్‌లోనే మద్యం సరఫరా, బ్రాండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అక్రమాలను ఆయన గుర్తించారు. పాపులర్ బ్రాండ్లను తొక్కేసి, డిమాండ్ లేని నకిలీ, లోకల్ బ్రాండ్లకు అడ్డగోలుగా ఇండెంట్లు పెట్టడంపై నాటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డికి, ప్రత్యేక అధికారి సత్యప్రసాద్‌కు ఆయన మెమోలు జారీ చేశారు. అయితే, ఆ మెమోలను వెనక్కి తీసుకోవాలని, సదరు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి కోటరీలోని ముఖ్య కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డిలు ఆయనపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చారు. రజత్ భార్గవ ఆధారాలతో సహా వీటిని దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించినందుకు రజత్ భార్గవ రెక్కలు విరిచేసేలా సీఎంవో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎక్సైజ్ స్పెషల్ సీఎస్ పరిధిలో ఉండే ఆర్డర్ ఫర్ సేల్ అధికారాలను ఆయన నుంచి రాత్రికి రాత్రే లాక్కొని, తమకు అనుకూలంగా పనిచేసే కిందిస్థాయి అధికారులకు కట్టబెట్టారు. ప్రసిద్ధ బ్రాండ్ల ఇండెంట్లను మ్యాన్యువల్ విధానంలో మార్చేసి, కమిషన్లు చెల్లించే మద్యం కంపెనీలకే ఆర్డర్లు వెళ్లేలా మాయాజాలం చేశారు. ఈ దందాను సీఎం సమీక్షల్లో రజత్ భార్గవ లేవనెత్తినా, ధనుంజయ్‌రెడ్డి ఆ అంశాలను మినిట్స్‌లో చేర్చకుండా తొక్కిపెట్టేవారని, జగన్ కోటరీ ఆదేశాల మేరకు బెంబేలెత్తించడంతో తాను ఒంటరిగా పోరాడలేక మౌనం వహించాల్సి వచ్చిందని ఆయన వాంగ్మూలంలో పేర్కొన్నారు.మరో దిగ్భ్రాంతికర విషయం ఏమిటంటే... వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే ముందు 2019 నుంచి 2024 వరకు జరిగిన రాఖీా ఆర్డర్ల డేటాను, ప్రభుత్వ రికార్డులను మాయం చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. అప్పటి ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్‌ను పాత తేదీలతో సంతకాలు చేసి డేటాను ట్యాంపర్ చేయమని సీఎంవో నుంచి

ఒత్తిడి తెచ్చారని, ఆయన అంగీకరించకపోవడంతో రజత్ భార్గవపై కూడా ఒత్తిడి పెంచారని తెలుస్తోంది. అయితే, తాము ఈ అక్రమాలకు సహకరించలేదని, దానికి సంబంధించిన రికార్డుల పరంపర ఇప్పటికీ సెక్రటేరియట్ ఫైళ్లలో భద్రంగా ఉందంటూ దానికి సంబంధించిన సాక్ష్యాలను కూడా ఆయన ఈడీ దర్యాప్తు అధికారుల ముందుంచారు.ప్రస్తుతం రజత్ భార్గవ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈడీ, సిట్ విచారణను మరింత వేగవంతం చేశాయి. సీఎంవో స్థాయి నుంచి సాగిన రూ. 3,500 కోట్ల కిక్‌బ్యాక్స్, మనీలాండరింగ్ నెట్‌వర్క్ గుట్టు వీడటంతో నాటి ప్రభుత్వ పెద్దలకు అరెస్టు భయం పట్టుకుంది. ప్రజాధనాన్ని దోచుకుని, జనం ప్రాణాలతో చెలగాటమాడిన లిక్కర్ ముఠా అసలు ముసుగులు త్వరలోనే పూర్తిగా తొలగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# పసిడి సొంతం చేసుకునే వారికి తీపికబురు




పసిడి ధరలు పతనమవుతున్నాయి. అయితే ఇది ఎంత వరకూ దిగి వస్తాయన్నది మాత్రం అంచనా వేయలేకపోతున్నారు. బంగారం విషయంలో మనం ఊహించింది ఎప్పుడూ జరగదు. ధరలు భారీగా తగ్గుతాయని భావిస్తే భారీగా పెరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి.అందుకే ధరలు స్వల్పంగా తగ్గుతుండటాన్ని ఆసరాగా తీసుకుని మరింత తగ్గుతాయన్న అంచనాకు రావడానికి మాత్రం వీలులేని పరిస్థితి. ధరలు తగ్గుదల ను చూస్తుంటే రానున్న కాలంలో భారీగా పెరిగినా పెరిగే అవకాశముందని అంటున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం కారణంగా కొంత ధరలు తగ్గుతున్నట్లు కనిపించినా తిరిగి ఊపందుకుంటాయని చెబుతున్నారు.

**నిత్యం మారుతూనే...**

బంగారం, వెండి ధరలు నిత్యం మారుతూనే ఉంటాయి. ఏ ఒక్కరోజు నిలకడగా ఉండవు. బంగారం అంటే అందరికీ ఇష్టమే. ప్రపంచ వ్యాప్తంగా సీజన్ తో సంబంధం లేకుండా కొనుగోలు చేసేది బంగారం, వెండి వస్తువులు మాత్రమే. అందుకే సీజన్లకు, అంతర్జాతీయ పరిణామాలకు ధరల మార్పులతో సంబంధం ఉండదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. గతంలో ఇలాగే అంచనా వేసిన కొందరు ఇంకా ధరలు తగ్గుతాయని భావిస్తే భారీగా ధరలు పెరిగి షాక్ ఇచ్చిన సంగతిని కూడా గుర్తు చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో ధరల ఒడిదుడుకులు, ద్రవ్యోల్బణం, డాలర్ తో రూపాయి పతనం, డాలర్ బలపడటం, విదేశాల్లో నెలకొన్న మాంద్యం, యుద్ధాలు ధరల్లో మార్పునకు కారణం కావచ్చు.

**ధరలు తగ్గుతూ...**

ధరల్లో అనిశ్చితి కారణంగా అమ్మకాలు నిలిచిపోయాయి. జ్యుయలరీ దుకాణాల యాజమాన్యం అనేక ఆఫర్లు ప్రకటిస్తున్నా దాని వైపు చూసేందుకు కూడా ఇష్టపడటం లేదు. బంగారం, వెండిపై పెట్టుబడి పెట్టేవారు కూడా కరువయ్యారు. గత కొన్నాళ్ల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఈరోజు దేశంలో బంగారం ధరలు తగ్గాయి. వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి ధరపై వంద రూపాయలు తగ్గింది. ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నమోదయిన బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,35,140 రూపాయలుగా ఉంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,47,430 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 2,29,900 రూపాయల వద్ద ట్రేడ్ అవుతుంది. మధ్యాహ్నానికి ధరల్లో మార్పులుండవచ్చు.

# చేయి చాచడమేనా? ఈ పరిస్థితికి కారణమెవ్వరు?




: జనసేన పార్టీ నాయకత్వం చేసిన తప్పిదం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందంటున్నారు జనసేన నేతలు. క్షేత్రస్థాయిలో కొన్నేళ్ల నుంచి పార్టీని బలోపేతం చేయకపోవడంతోనే ఇప్పుడు టీడీపీని సీట్ల కోసం బతిమాలుకోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా ఆవేదన చెందుతున్నారు. ఎన్నాళ్లు దేహి..అంటామని, శాసించే స్థాయికి ఎదగకుండా చేసిన నాయకత్వం తప్పిదమే ఇప్పుడు రాజీ పడాల్సి వస్తుందని కొందరు బాహాటంగా చెబుతున్నారు. బలమైన సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం లేకుండా కేవలం వ్యక్తిగత ఇమేజ్ లేదా సినిమా గ్లామర్ పైనే ఆధారపడితే రాజకీయ పార్టీలు దీర్ఘకాలంలో నిలదొక్కుకోవడం కష్టమనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో ఉంది. జనసేన పార్టీ ఎదుగుదల, వ్యూహాలు మరియు క్షేత్రస్థాయి బలంపై ద్వితీయ శ్రేణినేతలలో అసంతృప్తి వ్యక్తమవుతుంది. వన్ మ్యాన్ షో చేయడం వల్ల పార్టీ ఎన్నడూ బలోపేతం కాలేదని, క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని పెంచుకుంటూనే సీట్ల షేరింగ్ లో కొంత కూటమి పార్టీలపై వత్తిడి తెచ్చేందుకు అవకాశముండేదని నేతలు మధనపడుతున్నారు.

**నాయకుడి ఇమేజ్ తో...**

కేవలం నాయకుడి ఇమేజ్ ఎన్నికల్లో తాత్కాలికంగా ఓట్లు రాల్చవచ్చు. కానీ, నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని నడిపించేందుకు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ అవసరం. ఆ విషయాన్ని జనసేనాని మర్చిపోయారు. పార్టీ పెట్టి దశాబ్దకాలం గడిచిపోయినా నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వాన్ని తయారు చేసుకోకపోవడం వల్లనే ఇప్పుడు అవతలి వారిని దేబిరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల నుంచి పదే పదే చెబుతున్నా నాయకత్వం తమ మాటలను పెడచెవిని పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు తమను పట్టించుకోవడం లేదని చెబుతున్నా సమన్వయ కమిటీ పేరు చెప్పి మభ్య పెట్టే ప్రయత్నం చేశారని, ఇప్పుడు కూడా లింగమనేని రమేష్, నాదెండ్ల మనోహర్ లను రాయబేరాలకు పంపితే తమకు ఎలా న్యాయం జరుగుతుందని మరికొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తొలి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్న ఆలోచన లేకపోవడంతోనే ఇప్పుడు చేయి చాచాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు.

**బలమైన కమిటీలు లేకుంటే...**

జనసేనకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలమైన కమిటీలు లేకపోతే, ఎన్నికల సమయంలో ఓట్లను పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లడం కష్టమవుతుంది. పవన్ కళ్యాణ్ తన ప్రజాకర్షణతో యువతను బాగా ఆకట్టుకోగలిగినప్పటికీ, నిరంతర రాజకీయ పోరాటాలు, స్పష్టమైన మేనిఫెస్టో మరియు ప్రజా సమస్యలపై నిలకడైన వైఖరి మాత్రమే పార్టీని ప్రత్యామ్నాయ శక్తిగా మారుస్తాయి. గత ఎన్నికల అనుభవాలు, ప్రస్తుతం అధికారంలో భాగస్వామిగా ఉన్న పరిస్థితులను బట్టి జనసేన తన సంస్థాగత నిర్మాణాన్ని ఎంతవరకు బలోపేతం చేసుకుంటుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయకుండా ఉంటే ఇక భవిష్యత్ లో శాసనసభ ఎన్నికల్లో అధిక స్థానాలను ఎలా దక్కించుకుంటామని, అప్పుడు కూడా ఇదే ఫార్ములాను అవలంబించే అవకాశముందని అంటున్నారు. ఈ పరిస్థితి రావడానికి ప్రధాన కారణం పవన్ కల్యాణ్ వ్యవహార శైలి మాత్రమేనని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాలకు గాను జనసేన 21 స్థానాల్లో పోటీ చేసింది. అదే ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో శాపంగా మారిందని, అప్పుడు వ్యూహన్న జనసేనానిని అదే ఫార్ములాతో టీడీపీ సర్ది చెప్పే ప్రయత్నం చేస్తుందని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం తప్పంతా పవన్ కల్యాణ్ దేనన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది.

# అక్టోబర్ నెలలో ఈ 4 తేదీలను అస్సలు మిస్ అవ్వొద్దు : పెట్టుబడికి, ఇంటర్వ్యూలు, వ్యాపారానికి బెస్ట్



అక్టోబర్ నెల ఇప్పటికే సగం అయిపోయింది. న్యూమరాలజీ అంటే సంఖ్యాశాస్త్రం ప్రకారం ఈ నెల చాలా మంచిది. 2026 సంవత్సరం (2o0o2o6 = 10 అంటే 1) అలాగే 10వ నెల అయిన అక్టోబర్.. రెండింటిలోనూ '1' అనే అంకె శక్తి ఉంది. న్యూమరాలజీ ప్రకారం, 1 అంకెకు అధిపతి సూర్యుడు. అందుకే ఈ నెలంతా సూర్యుడి ప్రభావం, అనుగ్రహం ఎక్కువగా ఉంటాయి. అక్టోబర్ 10 వరకు పిత్రు పక్షాలు ఉండటం వల్ల చాలామంది కొత్త పనులు లేదా వ్యాపారాలు ప్రారంభించలేకపోయారు. అయితే, ఈ నెలలో మిగిలిన రోజుల్లో కొన్ని చాలా మంచి తేదీలు ఉన్నాయి. ఆ రోజున కొత్త వ్యాపారాలు మొదలుపెట్టినా లేదా భారీగా పెట్టుబడులు పెట్టినా మంచి ఫలితాలు ఉంటాయి.

**ఆస్ట్రోపత్రి సంఖ్యాశాస్త్ర నిపుణులు తెలిపిన శుభ తేదీల వివరాలు ఇవే:**

**1. డబ్బు, పెట్టుబడులకు మంచి రోజులు**

మీరు ఏవైనా పెద్ద ఫైనాన్షియల్ ప్లాన్ వేసుకోవాలన్నా, బడ్జెట్ సెట్ చేసుకోవాలన్నా లేదా డబ్బుకు సంబంధించిన ముఖ్యమైనవి నిర్వహించాలన్నా అక్టోబర్ 17, 23, 26 తేదీలు చాలా శ్రేష్ఠమైనవి. ఈ రోజుల్లో చేసే పెట్టుబడుల వల్ల మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. పెద్ద ఆర్థిక లావాదేవీలన్నీ ఈ తేదీల్లోనే చేయడం మంచిది.

**2. కెరీర్, వ్యాపారాల కోసం**

కొత్తగా ఉద్యోగంలో చేరాలన్నా, ఇంటర్వ్యూలకు వెళ్లాలన్నా, కెరీర్‌లో పెద్ద నిర్ణయాలు తీసుకోవాలన్నా అక్టోబర్ 19 ఇంకా 28 తేదీలు బాగా కలసివస్తాయి. ఈ రోజుల్లో మీరు చేసే ప్రయత్నాలు సక్సెస్ అయ్యే అవకాశాలు చాలా ఎక్కువ. ఉద్యోగం మారాలనుకునే వారు కూడా ఈ తేదీల్లోనే ప్రయత్నించడం ఉత్తమం.

**3. ప్రేమ, సంబంధ బాంధవ్యాల కోసం**

వివాహ సంబంధాలు ఖరారు చేసుకోవడానికి, నిశ్చితార్థం లేదా సంబంధిత శుభకార్యాలు మాట్లాడటానికి అక్టోబర్ 15 మరియు 24 తేదీలు అనుకూలమైనవి. ఒకవేళ ఎవరితోనైనా గొడవలు ఉండి, సంబంధాలు దెబ్బతిని ఉంటే.. ఈ రెండు రోజుల్లో మాట్లాడి సర్దుబాటు చేసుకోవడానికి చొరవ తీసుకోండి, త్వరగా సమస్యలు సమసిపోతాయి.

అక్టోబర్ నెలలో మీ పనులన్నీ విజయవంతంగా పూర్తి కావాలంటే పైన పేర్కొన్న తేదీలను ఉపయోగించుకోండి!

# విద్యార్థుల నిరసనలకు మద్దతుగా స్టేడియాల్లో బ్యానర్లు




ఫ్రాన్స్‌లో విద్యార్థుల నిరసనలు అంతర్జాతీయంగా దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ ఫుట్‌బాల్ సమాఖ్యకు చెందిన నైతిక మండలి అభిమానులు రాజకీయం గా తటస్థంగా ఉండాలని సూచించింది. నిరసనకారులపై పోలీసులు బలప్రయోగం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టేడియాల్లో ఫుట్‌బాల్ అభిమానులు విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేస్తున్నారు.పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ నిరసనలు చాలావరకు శాంతియుతంగానే సాగుతున్నప్పటికీ.. పోలీసులు బలప్రయోగం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు అల్లర్ల నిరోధక పోలీసులు విచ్చలవిడిగా బాష్పవాయువు ప్రయోగిస్తున్నారు. లాఠీలతో దాడులు చేస్తున్నారు. మంగళవారం నాటికి దేశవ్యాప్తంగా దాదాపు 8 వేల మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఫ్రాన్స్‌లో నిరసనల సందర్భంగా ఇంత పెద్ద సంఖ్యలో అరెస్టులు కావడం అసాధారణం.

**పోలీసుల చర్యలతో యువకులకు తీవ్ర గాయాలు...**

పోలీసులు ప్రయోగించిన బాష్పవాయువు గ్రెనేడ్ తగలడంతో 14 ఏళ్ల బాలుడి దవడ, అనేక పళ్లు విరిగిపోయాయి. స్టన్ గ్రెనేడ్‌కు సంబంధించిన ఘటనలో 15 ఏళ్ల బాలుడు తన చేతిని కోల్పోయాడు. నిరసనల సందర్భంగా పోలీసులు ఉపయోగించిన ఆయుధాల వల్ల మరికొందరు యువకులు కూడా జీవితాంతం ప్రభావం చూపే గాయాలపాలయ్యారు. గతవారం లాన్స్, లియోన్ జట్ల మధ్య జరిగిన లీగ్-1 మ్యాచ్‌లో సొంత జట్టు అభిమానులు ఓ బ్యానర్ ప్రదర్శించారు. 'అనుపాతానికి మించిన, పద్ధతి ప్రకారం సాగుతున్న పోలీసుల హింసను ఆపాలి' అని అందులో పేర్కొన్నారు. ఫ్రాన్స్ జాతీయ నైతిక, ప్రవర్తనా మండలి (సీఎన్ఈ) ఈ విషయాన్ని వెల్లడించింది.పీఎస్‌జీ, లే మాన్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో అరగంట సమయానికి అభిమానులు మరో బ్యానర్ ప్రదర్శించారు. 'మీ బలగాలు అణచివేస్తున్నాయి.. మా యువత ప్రతిఘటిస్తోంది' అని దానిపై రాశారు.

**క్రీడల్లో రాజకీయ తటస్థత తప్పనిసరి...**

యువ అభిమానుల్లో చాలామంది విద్యార్థులేనని, వారు నిరసనకారులకు మద్దతు తెలపడానికి ఫుట్‌బాల్ మ్యాచ్‌లను వేదికగా ఎంచుకోవడం వెనుక కారణాన్ని అర్థం చేసుకోవచ్చని సీఎన్ఈ పేర్కొంది. అయితే, రాజకీయ తటస్థత సూత్రం క్రీడా చట్టాల్లో పొందుపరిచినట్లు గుర్తుచేసింది. అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్ చార్టర్, ఫిఫా నిబంధనలు దీన్ని నిర్దేశిస్తున్నాయని తెలిపింది. జాతీయ స్థాయిలోనూ ఇదే సూత్రం వర్తిస్తుందని పేర్కొంది.రాజకీయ, భావజాల, మతపరమైన లేదా కార్మిక సంఘాలకు సంబంధించిన ప్రసంగాలు, ప్రదర్శనలు నిషేధమని సీఎన్ఈ స్పష్టం చేసింది. అలాగే రాజకీయ, తాత్విక, మతపరమైన లేదా కార్మిక సంఘాల అనుబంధాన్ని తెలిపే చిహ్నాలు, దుస్తులు ధరించడంపైనా నిషేధం ఉందని గుర్తుచేసింది.'క్రీడలు ప్రజలను ఏకం చేయాలి.. విడదీయకూడదు' అని నైతిక మండలి పేర్కొంది. ఫుట్‌బాల్ కుటుంబంలో అంతర్భాగమైన అభిమానులంతా ఎలాంటి పరిస్థితుల్లోనైనా తటస్థత సూత్రాన్ని పాటించాలని కోరింది.స్టేడియం రాజకీయ లేదా కార్మిక సంఘాల పోరాటాలకు వేదికగా మారకూడదని తెలిపింది. క్రీడల చుట్టూ ప్రజలంతా కలిసి ఆనందించే, వేడుకలు జరుపుకునే ప్రదేశంగా స్టేడియాలు కొనసాగాలని స్పష్టం చేసింది.

# తిరుమలలో కిక్కిరిసిన భక్తులు.. స్వామి వారి దర్శనానికి?




తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. నేడు గరుడ వాహన సేవ కావడంతో ఉదయం నుంచే భక్తుల రాక మొదలయింది. అలిపిరి టోల్ గేట్ నుంచి వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. కొండ మీదకు నేడు ద్విచక్ర వాహనాలను కూడా అనుమతించడం లేదు. గరుడ వాహన సేవను తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారని భావించిన పోలీసులు అందుకు అవసరమైన ఏర్పాట్లను చేశారు. భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. కొండ మీదకు వచ్చే భక్తులు అన్ని జాగ్రత్తలు తీసుకు రావాలని సూచిస్తున్నారు. వాహనాల పార్కింగ్ కు కూడా కొండ మీద ఇబ్బందిగా ఉంటుందని, అందుకే బస్సుల్లో భక్తులు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కోరుతున్నారు.

**గరుడ వాహన సేవ కావడంతో...**

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడసేవను నేడు తిలకించేందుకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తుండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అప్రమత్తమయ్యారు. స్వామివారిపై అపార విశ్వాసంతో తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు సంతృప్తికరమైన దర్శనం, వాహనసేవను కల్పించడమే ప్రతి ఉద్యోగి ప్రథమ కర్తవ్యమని అధికారులు చెబుతున్నారు. వాతావరణ శాఖ వర్ష సూచనలు చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. వర్షం వల్ల ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు విపత్తుల నిర్వహణ ప్రణాళికతో సిద్ధంగా ఉన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లను అధికారులు చేశా ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టారు.

**శిలాతోరణం వరకూ...**

తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు భక్తులతో నిండిపోయాయి. బయట శిలాతోరణం వరకూ భక్తుల క్యూ లైన్ విస్తరించింది. శ్రీవారి సర్వదర్శనం క్యూ లైన్ లోకి ఉదయం టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తలకు శ్రీవారి దర్శనం పద్దెనిమిది గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. మాడ వీధుల్లోనూ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. నిన్న శ్రీవారిని 72,337 మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారికి తలనీలాలు సమర్పించిన భక్తులు 33,548గా ఉన్నారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.87 కోట్లు వచ్చిందని అధికారులు తెలిపారు. నిన్న శ్రీవారి లడ్డూ ప్రసాదం అమ్మకం నాలుగు లక్షలు విక్రయించారు. నిన్న తిరుమలలో అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు 2.29 లక్షలుగా ఉంది.

# నిరసనకు చోటేదీ?

దేశ రాజధానిలో శాంతియుత నిరసనలకు దశాబ్దాలుగా వేదికగా ఉన్న జంతర్ మంతర్‌ను, నిరసన ప్రదేశంగా ఉన్న గుర్తింపు నుంచి తొలగించాలన్న ఢిల్లీ పోలీసుల నిర్ణయం, అది ఎంత ఏకపక్షమో ప్రశ్నిస్తూ పెద్ద నిరసనకే దారితీసింది. కేంద్ర హోం శాఖ అధీనంలోని ఢిల్లీ పోలీసులు, అక్టోబర్ 9న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశం తర్వాతే జంతర్ మంతర్‌ను 'డీనోటిఫై' చేశామని ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆ రోజు, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ అక్టోబర్ 10న జరగాల్సిన నిరసనలను నిలువరించేందుకు నగరంలోకి, నగరం లోపల రాకపోకలపై కేంద్రం విధించిన ఆంక్షలను సవాలు చేసిన పిటిషన్లను విచారించింది. ఆ సందర్భంగా, ఢిల్లీలో దశాబ్దాలుగా జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల ఏర్పాటుపై పునరాలోచన అవసరమని, మెరుగైన సౌకర్యాలున్న, విశాలమైన, బహిరంగ ప్రత్యామ్నాయ వేదికను పోలీసు కమిషనర్, ఇతర సమర్థ అధికారులు పరిశీలించాలని కోర్టు సూచించిందని నివేదికలు చెబుతున్నాయి. ఆ మరుసటి రోజు, అక్టోబర్ 11న, ఢిల్లీ పోలీసు కమిషనర్ అనురాగ్ కుమార్ స్టాండింగ్ ఆర్డర్ జారీ చేసి, జంతర్ మంతర్‌ను డీనోటిఫై చేసి, రామ్‌లీలా మైదానం, బురారీ మైదానం, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్‌ను కొత్త నిరసన వేదికలుగా ప్రకటించారు. ఈ నిర్ణయంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు, గురువారం (అక్టోబర్ 15) కేంద్రానికి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. జంతర్ మంతర్ ఉపయోగం, సామర్థ్యంపై అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకున్నారా? అన్నది పరిశీలిస్తామని ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం మౌఖికంగా వ్యాఖ్యానించినట్టు నివేదికలు తెలిపాయి.

ఈ వాదనలో కొంత నిజం ఉందన్నది అంగీకరించాల్సిందే. నిరసనల వల్ల ట్రాఫిక్ రద్దీ, సామాన్య ప్రయాణికులకు ఇబ్బంది కలగడం వాస్తవమే. కానీ ఇలాంటి వాదనలు, ప్రజాస్వామ్యంపైనే సాధారణంగా వినిపించే వాదనలంత మాత్రమే చెల్లుతాయి. ప్రజాస్వామ్యం నిర్ణయాలను ఆలస్యం చేస్తుందని, ఎన్నికలు అభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాలకు ఆటంకమని, కాబట్టి ఎన్నికలు, రాజకీయాలు తక్కువగా ఉండాలని చెప్పే ఒక ప్రతిగామి దృక్పథం ఉంది. పార్లమెంటుకు, రాష్ట్ర అసెంబ్లీలకు ఐదేళ్లకు ఒకేసారి ఎన్నికలు జరపాలన్న బీజేపీ ప్రతిపాదనా అదే తర్కంపై ఆధారపడిందని, అది అంతిమంగా ప్రజాస్వామ్య చట్టబద్ధతనే ప్రశ్నించేదని ఈ విమర్శ చెబుతోంది. ఇదే తరహాలో, ప్రజా చర్చ, నిరసన ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువులు; జంతర్ మంతర్ వద్ద నిరసనలకు వ్యతిరేకంగా చేసే వాదన వాటికే విరుద్ధం. చాలా ప్రజాస్వామ్య దేశాల్లో నిరసన వేదిక నగరం నడిబొడ్డునే ఉంటుంది, వాషింగ్టన్ డీసీ, లండన్‌లో చూసినట్టు. నిరసనకారులు సాధారణంగా నిర్ణయ ప్రక్రియలో ప్రాతినిధ్యం లేని అట్టడుగు వర్గాలు; వీధి నిరసన వారి అధికార లేమికి ఫలితం, వేరే మార్గం లేనివారికి మాట వినిపించే సాధనం. అలాంటివారిని అధికార కేంద్రానికి దూరంగా నెట్టి, కనిపించకుండా చేయడం, వారి ప్రయత్నాన్నే అవమానించడమని విమర్శకులు అంటారు. జంతర్ మంతర్ పార్లమెంటు భవన సముదాయానికి, రాష్ట్రపతి భవనానికి దగ్గరగా ఉండటమే నిరసనకారులు అక్కడికి రావాలనుకోవడానికి కారణం. ప్రజా శాంతిభద్రతల పేరుతో వారిని నగరం అంచులకు నెట్టేస్తే, వారు తప్పించుకోవాలనుకునే పరిస్థితిలోనే మరింత చిక్కుకుపోతారు.

ఈ వివాదానికి చారిత్రక నేపథ్యం ఉంది. 2017లో జాతీయ హరిత ట్రైబ్యునల్ జంతర్ మంతర్ వద్ద నిరసనలను నిషేధించిన తర్వాత, 2018 జులైలో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు (జస్టిస్ ఏకే సిక్రీ, జస్టిస్ అశోక్ భూషణ్ ధర్మాసనం) ఢిల్లీ పోలీసులు ప్రతి 60 రోజులకూ సెక్షన్ 144 ప్రకటిస్తూ రాజధాని మధ్య ప్రాంతంలో వాస్తవంగా "సమగ్ర నిషేధం" విధించడాన్ని తప్పుపట్టింది. రామ్‌లీలా మైదానం అందుబాటులో ఉందని గుర్తిస్తూనే, జంతర్ మంతర్ రోడ్డును నియంత్రిత పద్ధతిలో అందుబాటులో ఉంచాలని, సరైన మార్గదర్శకాలతో నిరసనలను క్రమబద్ధీకరించవచ్చు కానీ శాంతియుతంగా ప్రదర్శనలు చేసే ప్రాథమిక హక్కును పూర్తిగా నిషేధించకూడదని స్పష్టం చేసింది. పాల్గొనేవారి సంఖ్యను నియంత్రించడం, పార్లమెంటు, సుప్రీంకోర్టు, ప్రముఖుల నివాసాల నుంచి కనీస దూరం వంటి నిబంధనలను మార్గదర్శకాల్లో చేర్చవచ్చని సూచించింది. అంటే రాజ్యాంగ న్యాయస్థానమే గతంలో సమతుల్యతను సూచించింది: నియంత్రణ అవును, నిషేధం కాదు. ఇప్పుడు అక్టోబర్ 11 ఉత్తర్వు ప్రత్యామ్నాయాలుగా ప్రకటించిన బురారీ, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్ వంటివి కేంద్ర ప్రాంతానికి చాలా దూరంలో ఉన్నాయి; రామ్‌లీలా మైదానం ఇంతకుముందే అందుబాటులో ఉన్నా, అక్కడ నిరసనలకు కనిపించే ప్రభావం తక్కువ. పైగా, సుప్రీంకోర్టు సూచన "ప్రత్యామ్నాయ వేదికను పరిశీలించండి" అన్నది కాగా, పోలీసులు దాన్ని జంతర్ మంతర్‌ను పూర్తిగా తొలగించే నిర్ణయంగా మలిచారనే విమర్శ ఉంది. ఇది కూడా అక్టోబర్ 10, 11 తేదీల్లో జరిగిన భారీ నిర్బంధాలు, మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల నిలిపివేత ఆరోపణలు, జర్నలిస్టులపై చర్యలపై వచ్చిన ఆరోపణల తర్వాత వచ్చింది; సుప్రీంకోర్టు ఆ విషయంలో కేంద్రానికి కోర్టు ధిక్కార నోటీసు కూడా జారీ చేసింది. ఈ క్రమంలో, భద్రత, సౌకర్యం పేరుతో నిరసన వేదికను తొలగించడం, అసమ్మతిని ప్రజల కంటినుంచి దూరం చేసే ప్రయత్నంగా కనిపిస్తుందన్న అనుమానాలు సహజం. పోలీసులు నిజంగా ప్రజల సౌకర్యం, నిరసనకారుల సౌకర్యాల మెరుగుదలనే లక్ష్యంగా పెట్టుకుంటే, జంతర్ మంతర్‌ను కొనసాగిస్తూనే, నియమాలతో కూడిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, నీరు, నీడవంటి సౌకర్యాలు కల్పించవచ్చు; లేదా జంతర్ మంతర్‌కు దగ్గరగా సమానమైన ప్రభావం ఉండే, విశాలమైన ప్రదేశాన్ని ఎంపిక చేయవచ్చు. ఏ నిర్ణయమైనా నిరసనకారుల అభిప్రాయం, పారదర్శక ప్రక్రియ, స్పష్టమైన కారణాలతో జరగాలి. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ అంశాన్ని పరిశీలిస్తున్నందున, 2018 తీర్పు స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని, నిరసన హక్కు, ప్రజా సౌకర్యం మధ్య సరైన సమతుల్యతను నిర్దేశిస్తుందని ఆశిద్దాం. ఎందుకంటే, వినిపించే చోటు లేకపోతే, గళం అర్థరహితమవుతుంది; ప్రజాస్వామ్యంలో అసమ్మతికి చోటు ఉండాలి, కనిపించేంత దగ్గరలోనే ఉండాలి.

## పనికొచ్చే పలుకు



### అడ్డుపడుతున్నది.. పరిస్థితా? మీ ఆలోచనా?

జీవితంలో మనం అనుకున్నది సాధించలేకపోవడానికి ఎన్నో కారణాలు చెబుతుంటాం. 'నా వయసు అయిపోయింది', 'నా దగ్గర డబ్బు లేదు', 'నాకు సరైన అవకాశాలు రాలేదు', 'నాకంత టాలెంట్ లేదు', 'నన్ను ప్రోత్సహించేవాళ్లు ఎవరూ లేరు'.. ఇలా మన వైఫల్యాలకు ఒక్కో కారణాన్ని వెతుక్కుంటాం. వాటిలో కొన్ని నిజమైన సమస్యలు కావచ్చు. కానీ వాటన్నింటినీ అధిగమించలేని అడ్డుగోడలుగా భావించడమే అసలైన సమస్య. ఒక్కసారి ఆలోచించండి.. మీలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవాళ్లు ఎంతోమంది జీవితంలో విజయం సాధిస్తున్నారు. మీ వయసులోనే కొత్తగా కెరీర్ ప్రారంభిస్తున్నవాళ్లు ఉన్నారు. ఎన్నోసార్లు విఫలమైనా మళ్లీ ప్రయత్నిస్తూ తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్నవాళ్లు ఉన్నారు. మరి వాళ్లకు లేని సౌకర్యాలు మీకూ లేకపోవచ్చు. వాళ్లకు ఎదురుకాని సమస్యలు మీకు ఎదురై ఉండవచ్చు. అయినప్పటికీ వాళ్లు ముందుకు వెళ్తున్నారంటే, మనం కూడా ప్రయత్నించడానికి అవకాశం ఉందనే కదా అర్థం! మీ పరిస్థితులు మీ ప్రయాణాన్ని కష్టతరం చేయవచ్చు. కానీ మీ ప్రయాణం ఎక్కడితో ముగియాలో అవే నిర్ణయించాల్సిన అవసరం లేదు.

ఇక్కడే మనం ఒక చిన్న విషయాన్ని అర్థం చేసుకోవాలి. వాస్తవిక పరిమితులు వేరు.. మనసులో మనం సృష్టించుకునే పరిమితులు వేరు. డబ్బు లేకపోవడం నిజమైన సమస్యే. కానీ డబ్బు లేదని కొత్త నైపుణ్యం నేర్చుకోవడానికి ప్రయత్నించకపోవడం మన నిర్ణయం. వయసు పెరగడం సహజం. కానీ వయసు పెరిగిందని ఇక కొత్తగా ఏమీ నేర్చుకోలేమనుకోవడం మన అపోహ. ఒకసారి విఫలమవడం వాస్తవం. కానీ మనం దేనికీ పనికిరామని నిర్ణయించుకోవడం మనం మనకు ఇచ్చుకునే తప్పుడు తీర్పు.

ముఖ్యంగా జెన్ జీ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ రోజుల్లో మన చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా జ్ఞానం అందుబాటులో ఉంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయి. అదే సమయంలో సోషల్ మీడియా మనలో పోలికలను, అసంతృప్తిని కూడా పెంచుతోంది. ఎవరో ఖరీదైన కారులో తిరుగుతుంటారు.. మరొకరు విదేశాల్లో చదువుకుంటుంటారు.. ఇంకొకరు చిన్న వయసులోనే లక్షలు సంపాదిస్తున్నట్లు కనిపిస్తారు. వాళ్ల హైలైట్స్ చూసి మన జీవితాన్ని తక్కువగా అంచనా వేసుకుంటాం. కానీ గుర్తుంచుకోండి.. ఇతరుల జీవితాల్లో కనిపించే ఫలితాలతో మీ జీవితంలోని ప్రారంభ దశను పోల్చుకోవడం న్యాయం కాదు. నిజానికి జీవితాన్ని మార్చేది వైరల్ రీల్ కాదు.. దాని తర్వాత మీరు తీసుకునే నిర్ణయం. ఒక గంట ప్రేరణ పొందడం కంటే, ప్రతిరోజూ ఇరవై నిమిషాలు ఒక కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం విలువైనది. పెద్ద లక్ష్యాన్ని ప్రకటించడం కంటే, ఈ రోజు దాని కోసం ఒక చిన్న అడుగు వేయడం ముఖ్యం. ఒక్కరోజులో అద్భుతం జరగాలని ఆశించడం కంటే, వంద రోజులు నిలకడగా ప్రయత్నించడం గొప్పది.

కాబట్టి మీ జీవితంలో మిమ్మల్ని వెనక్కి లాగుతున్న ఒక అంశాన్ని గుర్తించండి. అది భయమా? వాయిదా వేసే అలవాటా? ఆత్మవిశ్వాసం లేకపోవడమా? ఆర్థిక సమస్యా? దాన్ని స్పష్టంగా గుర్తించిన తర్వాత, దాని పరిష్కారం కోసం ఈ రోజే ఒక చిన్న పని మొదలుపెట్టండి. డబ్బు సమస్య అయితే ఆదాయాన్ని పెంచే నైపుణ్యంపై దృష్టి పెట్టండి. సమయం లేదనిపిస్తే, మీ రోజువారీ అలవాట్లను పరిశీలించండి. భయం అడ్డుపడుతుంటే, చిన్న ప్రయత్నంతో దాన్ని ఎదుర్కోండి. జీవితంలో అందరికీ ఒకే రకమైన అవకాశాలు ఉండవు. అందరికీ ఒకే వేగంతో విజయం కూడా రాదు. మీ ప్రయాణం మరొకరిలా ఉండాల్సిన అవసరం లేదు. మీరు నిన్నటి కంటే ఈ రోజు కొంచెం మెరుగ్గా ఉంటే చాలు. నెమ్మదిగా వెళ్లినా పర్వాలేదు.. ఆగిపోకండి. ఎందుకంటే, మీ జీవితాన్ని మార్చే మొదటి అడుగు పరిస్థితులు మారినప్పుడు కాదు.. మీ గురించి మీరు ఆలోచించే విధానం మారినప్పుడు మొదలవుతుంది.

# ద్రవ్యోల్బణం గుమ్మంలో సామాన్యుడు!



ఆదాయాల కంటే ధరలు వేగంగా పెరుగుతున్నప్పుడు, అసలే అరకొర సంపాదనతో బతుకుబండిని లాక్కొచ్చే సామాన్యుల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోతుంది. అది పోషకాహార భద్రతను, జీవన నాణ్యతను దెబ్బతీసి ప్రజలను దుర్బలం చేస్తుంది. ధరల దెబ్బకు వినియోగం క్షీణించేకొద్దీ ఉత్పాదకత, ఉపాధి, ఆర్థిక వృద్ధిపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. వస్తు సేవల కోసం దేశీయ ప్రజానీకం వెచ్చించే మొత్తం భారత జీడీపీలో 61 శాతానికి పైగా ఉందన్న సంగతిని గుర్తుంచుకుంటే, వినియోగం తగ్గితే ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టమో అర్థమవుతుంది. అస్తవ్యస్త వాతావరణం, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా గొలుసుల్లో అవాంతరాలు ఆహార, ఇంధన ధరలను మండిస్తున్నాయి. అవి పొదుపును మింగేస్తూ, ద్రవ్యోల్బణానికి కొత్త రెక్కలు తొడుగుతున్నాయి. ప్రభుత్వ గణాంకాల శాఖ (మోస్పీ) ప్రకారం, సెప్టెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులోని 4.83 శాతం నుంచి 5.54 శాతానికి పెరిగింది; ఇది దాదాపు రెండేళ్ల గరిష్ఠం, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రతి నెలా పెరుగుతూ వస్తోంది, వరుసగా నాలుగో నెల రిజర్వ్ బ్యాంక్ 4 శాతం లక్ష్యాన్ని మించింది. ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి చేరింది, ఆహార ధరలు ఎక్కువ వాటా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం (6.08 శాతం) పట్టణాల (4.88 శాతం) కంటే ఎక్కువ; ఉల్లి ధరలు గత ఏడాదితో పోలిస్తే 108 శాతం పెరిగి రెట్టింపయ్యాయి. 2026–27కు ఆర్‌బీఐ ద్రవ్యోల్బణ అంచనా 5.2 శాతం. వడ్డీ రేట్లు పెంచడం వంటి ద్రవ్య విధాన చర్యలతో ద్రవ్యోల్బణానికి పూర్తిగా పగ్గాలు బిగించడం కుదరదు; అందుకే సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వాల క్రియాశీలక జోక్యం ఇప్పుడు అనివార్యం. పశ్చిమాసియా ఘర్షణలతో భారత ముడిచమురు దిగుమతుల బిల్లు తడిసిమోపెడవుతోంది: గత ఏడాది ఏప్రిల్–ఆగస్టులో 5,040 కోట్ల డాలర్లుగా ఉన్న ఆ వ్యయం ఈ ఏడాది అదే ఐదు నెలల్లో 7,480 కోట్ల డాలర్లకు పెరిగింది.

అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో ఒడుదొడుకుల కారణంగా తయారీ, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి. దేశంలో 70 శాతానికి పైగా సరకు రవాణా రహదారుల ద్వారానే జరుగుతోంది, ఆ ఖర్చులో దాదాపు 42 శాతం ఇంధనానికే వెళ్తుంది. కాబట్టి డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు పెరిగితే ఆహార ఉత్పత్తులు, నిత్యావసరాలు ఖరీదవుతాయని క్రిసిల్ నివేదిక కొన్ని నెలల క్రితమే హెచ్చరించింది; లీటరు చమురు ధర పది రూపాయలు పెరిగితే వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 48 బేసిస్ పాయింట్ల మేర పెరుగుతుందని అది లెక్కగట్టింది. పెట్రోల్, డీజిల్‌పై పన్నులను పరిమితం చేసి, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెడితేనే ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తుంది. అయితే ఇంధన పన్నులు ప్రభుత్వ ఆదాయంలో పెద్ద భాగం కాబట్టి, తగ్గించడం ఆర్థిక క్రమశిక్షణకు సవాలుగా మారే అవకాశం ఉందన్నదీ నిజమే; సమతుల్యమైన, లక్షిత చర్యలు అవసరం. ఇంకో వైపు ఆహార ధాన్యాల పరిస్థితిపై ప్రభుత్వ వర్గాలు సానుకూల చిత్రం ఇస్తున్నాయి: రికార్డు స్థాయి ఉత్పత్తి, ప్రభుత్వం వద్ద గణనీయమైన నిల్వల వల్ల గత ఏడాది కాలంగా ధాన్యాల ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయని వారు చెబుతున్నారు. ఇది ఉపశమనకరమే, ముఖ్యంగా ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత ధాన్యం అందుతున్న నేపథ్యంలో. కానీ బియ్యం సహా పలు నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్నాయని, కూరగాయలు, పండ్ల ధరలు నింగిని తాకుతున్నాయని సామాన్యులు చెబుతున్నారు. ఈ రెండు చిత్రాల మధ్య అంతరమే సమస్య: మొత్తం ఉత్పత్తి, నిల్వలు ఉన్నా, అవి వంటింటికి చేరే క్రమంలో ధరలు పెరుగుతున్నాయి. ఎల్ నినో వల్ల ఆహార ద్రవ్యోల్బణం మరింత పెరిగే ముప్పు ఉంది; ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే 13 శాతం తక్కువగా ముగియడం కూడా ఆందోళనకరం. అయితే ద్రవ్యోల్బణానికి వాతావరణ మార్పులే ఏకైక కారణం కాదు. దేశవ్యాప్తంగా సుమారు ఇరవై పంటలనే ఎక్కువగా పండిస్తుండటం, వాటిలోనూ కొన్ని రకాలు అతికొద్ది రాష్ట్రాల్లోనే అధికంగా సాగవుతుండటం సమస్యాత్మకం; వంటనూనెలు, పప్పుధాన్యాలకు దిగుమతులపై ఆధారపడటం అదనపు ఇబ్బంది. జాతీయ స్థాయి సేద్య ప్రణాళికతో పంటల వైవిధ్యాన్ని పెంచడం, నిల్వ వసతులు పెంచి పంట వృథాను అరికట్టడం, ఉత్పత్తి నుంచి వినియోగదారుని వరకు సరఫరా గొలుసును బలోపేతం చేయడంపై ప్రభుత్వాలు శ్రద్ధ వహిస్తేనే దీర్ఘకాలంలో దేశానికి లబ్ధి కలుగుతుంది.

ధరల భారంతో పాటు సామాన్యుడి పొదుపును మరో రూపంలో హరిస్తున్న ముప్పు ఆన్‌లైన్ మోసాలు. ద్రవ్యోల్బణం "అదృశ్య పన్ను" అయితే, సైబర్ మోసాలు "అదృశ్య దోపిడీ". ఆదాయం చాలక, అప్పులు, "తొందరగా డబ్బు" ఆశలు పెరిగినప్పుడు, మోసగాళ్లు వాటినే ఎరగా వేస్తారు: అధిక రాబడుల పెట్టుబడి పథకాలు, తక్షణ రుణ యాప్‌లు, నకిలీ తగ్గింపు ఆఫర్లు, ప్రభుత్వ పథకాల పేరుతో నకిలీ లింకులు, "డిజిటల్ అరెస్ట్" బెదిరింపులు. పీఐబీ గణాంకాల ప్రకారం, 2021 నుంచి 2025 వరకు జాతీయ సైబర్ నేర నివేదిక పోర్టల్‌లో 65.9 లక్షలకు పైగా ఆర్థిక మోసాల ఫిర్యాదులు నమోదయ్యాయి, నష్టం 55,000 కోట్ల రూపాయలకు పైగా; కానీ ఎఫ్‌ఐఆర్‌లు 1.96 లక్షలే (సుమారు 3 శాతం), స్తంభింపజేసిన మొత్తం 8,189 కోట్లు (సుమారు 15 శాతం) (ఈ నిష్పత్తులు నా లెక్క). ఈ ఏడాది జూన్ 30 నాటికి 32.8 లక్షల ఫిర్యాదుల్లో 11,158 కోట్ల రూపాయలను కాపాడామని ప్రభుత్వం చెబుతోంది, ఇది విజయమే, కానీ నష్టంతో పోలిస్తే తక్కువ. మరి సాంకేతికత ఇంత ముందుకు వెళ్తున్నా మోసాలను ఎందుకు అదుపు చేయలేకపోతున్నాం? మోసగాళ్లు నియంత్రణ వ్యవస్థల కంటే వేగంగా కొత్త పద్ధతులు కనిపెడుతున్నారు; మోసం సొమ్ము చేతులు మారే 'మ్యూల్' బ్యాంకు ఖాతాలను సకాలంలో గుర్తించలేకపోతున్నాం; యూపీఐ వేగంలో డబ్బు క్షణాల్లో మాయమవుతుంది, ఫిర్యాదు చేసేలోపే అది విదేశాలకు చేరవచ్చు; కొన్ని నెట్‌వర్కులు సరిహద్దులు దాటి నడుస్తున్నాయి, దర్యాప్తుకు అధికార పరిమితులున్నాయి; బ్యాంకులు, టెలికాం సంస్థలు, యాప్ వేదికల జవాబుదారీ తగినంతగా లేదు; పోలీసుల సాంకేతిక నైపుణ్యాలు, సిబ్బంది కొరత; చివరికి ప్రజల్లో డిజిటల్ అవగాహన లేకపోవడం. పరిష్కారం కూడా బహుముఖంగా ఉండాలి: అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకులే తక్షణం ఆపగలగడం, మ్యూల్ ఖాతాలపై నిజ–సమయ నిఘా, ఫిర్యాదు నుంచి ఎఫ్‌ఐఆర్, రికవరీ వరకు వేగవంతమైన ప్రక్రియ, వేదికలకు బాధ్యత, ప్రజలకు స్థానిక భాషల్లో అవగాహన. ప్రజలు కూడా ఈ అనిశ్చిత ఆర్థిక వాతావరణంలో అనవసర ఖర్చులు, అప్పులకు దూరంగా ఉండటం, "అసాధారణ లాభాల" వాగ్దానాలను నమ్మకపోవడం, ఓటీపీ, బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పకపోవడం వంటి జాగ్రత్తలతో తమను తాము కాపాడుకోవాలి. ధరల భారం, మోసాల భయం – ఈ రెండింటి నుంచి సామాన్యుడిని కాపాడటమే ప్రభుత్వాల ప్రాధాన్యత కావాలి; ఎందుకంటే వినియోగదారుడే ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. ■



జీవితంలో విజయం సాధించడానికి కావాల్సింది డిగ్రీలు, డబ్బు కాదు.. పట్టుదల, నేర్చుకోవాలనే తపన. వైఫల్యాలు కుంగదీయడానికి కాదు.. గెలుపు దిశగా నడిపించడానికి వస్తాయి. తప్పులు మనలోని లోపాలను చూపిస్తే, ఇబ్బందులు మనలోని సామర్థ్యాన్ని వెలికితీస్తాయి. ప్రతి అనుభవం ఒక పాఠం.. ప్రతి సవాలు కొత్త అవకాశం. అనుభవాలనే గురువులుగా స్వీకరించినప్పుడే నిజమైన జ్ఞానం మన సొంతమవుతుంది. నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉన్నచోటే సృజనాత్మకతకు బీజం పడుతుంది. పరిపూర్ణత అనేది ఒక్కరోజులో సాధించేది కాదు.. నిరంతర సాధనతో సానపడే నైపుణ్యం. డబ్బు విజయానికి సాధనం కావచ్చు.. కానీ పట్టుదల, జ్ఞానం, అనుభవాలే విజయానికి అసలైన పునాదులు!

-మహాదేవ

## వింతల్లో వింతలు

### లైబ్రరీలో 'తేనె' దొంగ!



'విన్నీ ది పూహ్' పుస్తకానికి సరిగ్గా వందేళ్లయిన అక్టోబర్ 14న, తెల్లవారుజామున 6 గంటలకు కాలిఫోర్నియా మామత్ లేక్స్ లైబ్రరీలోకి ఓ నల్ల ఎలుగుబంటి చొరబడింది! సిబ్బంది స్నాక్ నిల్వల దగ్గరికి నేరుగా వెళ్లి పీనట్ బటర్, పీచ్ కప్పులు, కుకీలు లాగించి, "తప్పనిసరిగా" ఒక తేనె జాడీని కూడా తీసుకుంది! తర్వాత షెల్ఫులు, కొత్త పుస్తకాల విభాగం, రెఫరెన్స్ డెస్క్ చూస్తూ షికారు చేసి, తనంతట తానే వెళ్లిపోయింది. ఒక్క పుస్తకానికీ నష్టం లేదు, కానీ "తేనె జాడీ ఇంకా తిరిగి ఇవ్వలేదు" అని లైబ్రరీ చమత్కరించింది. "కొత్త 'లైబ్-ఎలుగు-రియన్' పూహ్ పుస్తకం కోసం వచ్చినట్టుంది!" అని అధికారులు నవ్వుకున్నారు.

# సిరుల అన్నం..మిల్లెట్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్స్‌పర్ట్స్ చెప్పే మాటలివె



"సూపర్ ఫుడ్, వండర్ గ్రెయిన్".. మిల్లెట్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్స్‌పర్ట్స్ చెప్పే మాటలివి. "హై కార్బ్, మూడు పూటలా తింటే వెరీ డేంజర్".. ఇవి అన్నం ప్రస్తావన వచ్చినప్పుడు చెప్పే మాటలు. అయినా.. జనాలు అన్నమే ఎందుకు తింటున్నరు అంటే దీనికి చాలా కారణాలు ఉన్నయ్. హరిత విప్లవం నుంచి ప్రభుత్వ విధానాల వరకు అన్ని అన్నానికే ఓటేశాయ్?. ఇప్పుడు 'యూ' టర్న్ తీసుకుని మళ్లీ పాత పద్ధతులే మేలు అంటున్నరు ఎక్స్?పర్ట్స్?. ఒకప్పుడు పేదల ఆకలిని తీర్చిన ఈ చిరు ధాన్యాలు ఇప్పుడు వాళ్లకే దూరమైనయ్?. అందుకే వాటిని మళ్లీ అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఐక్యరాజ్య సమితితోపాటు చాలా దేశాలు ప్రయత్నిస్తున్నయ్?. అందులో భాగంగానే అందరూ మధ్యాహ్న భోజనంగా మిల్లెట్స్? తీసుకోవాలని మన ప్రధాని నరేంద్ర మోడీ కూడా చెప్తున్నరు.
పల్లెల్లో పెద్దవాళ్లు "పండుగలు, పబ్బాలకే తెల్లన్నం తినేటోళ్లం. మిగతా రోజుల్లో తైద అంబలి, జొన్న రొట్టెలు, సామల అన్నమే దిక్కు" అని చెప్తుంటారు. తర్వాత ఆ పరిస్థితి నుంచి.. రోజూ అన్నం తిని ఎప్పుడో ఒకసారి మిల్లెట్స్? తినే పరిస్థితికి వచ్చారు. కానీ.. ఇప్పుడు మళ్లీ పాత అలవాట్లే మంచివని, మిల్లెట్స్? తినాలని న్యూట్రిషనిస్ట్?లు చెప్తున్నారు. అంతెందుకు మన ప్రధానితోపాటు ఐక్యరాజ్య సమితి కూడా 'చిరు ధాన్యాలతోనే ఆరోగ్య సిరి' అంటోంది. అసలు మిల్లెట్స్?లో ఏముంది? నిజంగానే వాటిని తినాల్సిన అవసరం ఉందా? అన్నీ తెలిసినా అన్నమే ఎందుకు తింటున్నారు?

### ఎన్విరాన్‌మెంట్‌కు మంచిది

మిల్లెట్స్? సాగు మనకే కాదు.. ఎన్విరాన్?మెంట్?కు కూడా మేలు చేస్తుందని సైంటిస్ట్?లు అంటున్నారు. "ఇప్పుడు తింటున్న ధాన్యాల దిగుబడిని పెంచడం, వాటిని చీడల నుంచి తట్టుకునే విధంగా డెవలప్? చేయడం కంటే.. వాటితోపాటు చిరు ధాన్యాలను పండించి, తినడం మంచిద"ని చెప్తున్నారు. అలా చేయడం ఎన్విరాన్?మెంట్?కు కూడా మంచిదని నిరూపించారు. 2019లో ఇండియాలో కొంత విస్తీర్ణంలో వరి సాగుకు బదులు మిల్లెట్స్? (సజ్జలు, జొన్నలు లాంటివి) వేసి, పరిశీలించారు. అప్పుడు సైంటిస్ట్?లు ఈ పంటలు వరితో పోలిస్తే తక్కువ గ్రీన్?హౌజ్? గ్యాస్?ను విడుదల చేస్తాయని, వాతావరణంలో మార్పులు రాకుండా కాపాడేందుకు ఈ పంటలు ఉపయోగపడతాయని తెలుసుకున్నారు. వరితో పోలిస్తే.. నీళ్లు, శ్రామిక శక్తి కూడా తక్కువ అవసరం అవుతాయని చెప్పారు. ఈ పంటలు పండడానికి సింథటిక్ ఎరువులు, పురుగు మందులు అవసరం లేదు. కాబట్టి కెమికల్? ఫ్రీ. దాదాపు అన్ని రకాల మిల్లెట్స్?కి పైపొర చాలా గట్టిగా ఉంటుంది. ఇవి చాలా చిన్న సైజ్?లో ఉంటాయి. అందుకే కరువు, తెగుళ్లను, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటాయి.

### ఎక్కడైనా పండుతాయి

వరి, గోధుమలతో పోలిస్తే తక్కువ టైంలో పండుతాయి. చాలా రకాల మిల్లెట్స్ 70%--%100 రోజుల్లో పండుతాయి. కానీ.. వరి, గోధుమలు పండడానికి 120%--%-150 రోజులు పడుతుంది. అంతేకాదు వరి, గోధుమలతో పోలిస్తే వీటిని పండించడానికి నీళ్ల అవసరం తక్కువే. మిల్లెట్స్? పండడానికి తక్కువలో తక్కువ 350%--%500 మిల్లీమీటర్లు వర్షపాతం అవసరం. అదే వరి, గోధుమలకు అయితే 600-%--%1,200 మిల్లీమీటర్ల వర్షం కావాలి. అంటే తక్కువ వర్షపాతం ఉండే ప్రాంతాల్లో కూడా మిల్లెట్స్? పండుతాయి. కొండ ప్రాంతాల్లో కూడా పండించొచ్చు.
కర్నాటకలోని తుంకూరుకు 70 కి.మీ దూరంలో సిరా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో హెూండూరే గ్రామం ఉంది. ఆ గ్రామంలో కోరలె రఘు అనే రైతు ప్రతి ఏడాది వానాకాలంలో మొక్కజొన్న పండిస్తుంటాడు. ఆ ప్రాంతంలో నీటికి చాలా కరువు ఉంటుంది. ఎక్కువమంది వర్షం మీద ఆధారపడి సాగు చేస్తుంటారు. ప్రతిసారి సరిగ్గా వర్షాలు పడకపోవడంతో పంటలు సరిగా పండేవి కాదు. దాంతో కొన్నేండ్ల క్రితం రఘు అందు కొర్రల సాగు మొదలుపెట్టాడు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. వర్షాలు పెద్దగా పడకపోయినా మంచి దిగుబడి వస్తోంది. 2011లో మొదటిసారి ఎనిమిదిన్నర ఎకరాల్లో అందు కొర్రలు సాగు చేశాడు. అప్పుడు 80 క్వింటాళ్ల దిగుబడిని సాధించాడు. ఆ తర్వాత దిగుబడి మరింత పెరిగింది. పంటలో కొంత భాగం తోటి రైతులకు విత్తనాల కోసం అమ్ముతున్నాడు. మిగతా పంటను మార్కెట్?లో అమ్ముతున్నాడు. రఘును చూసి ఎంతోమంది రైతులు నీళ్లున్నా కూడా మిల్లెట్స్? సాగు చేయడానికే ఇష్టపడుతున్నారు. హెూండూరేలో ఇప్పుడు చాలామంది రైతులు అందు కొర్రలు పండిస్తున్నారు.

### ప్రపంచవ్యాప్తంగా డిమాండ్

కొన్నేండ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్స్?కి డిమాండ్? ఏర్పడింది. అందులోనూ కరోనా తర్వాత డిమాండ్? మరింత పెరిగింది. కానీ.. డిమాండ్?కు సరిపడా ప్రొడక్షన్? లేకపోవడంతో కొన్ని రకాల మిల్లెట్స్? ధరలు పెరుగుతున్నాయి. అందుకే ఈ వెలితిని భర్తీ చేసేందుకు యూఎన్?వోతో పాటు చాలా దేశాలు పనిచేస్తున్నాయి. మిల్లెట్? సాగు విస్తీర్ణం, ప్రొడక్షన్?లో మన దేశానికి 19 శాతం గ్లోబల్? షేర్ ? ఉన్నప్పటికీ దేశంలోని మొత్తం ఆహార ఉత్పత్తిలో అది చాలా తక్కువ. ప్రపంచంలో ఎక్కువగా సహార చుట్టు పక్కల ఉన్న ఆఫ్రికన్? దేశాల్లో, ఆసియా అంతటా ఉన్న చిన్న కమతాల రైతులే వీటిని పండిస్తున్నారు. ఈ పంటలు ఫుడ్?, పశువుల మేత, బయో ఫ్యుయెల్స్?ని అందిస్తున్నాయి. ప్రస్తుతం మన దేశం ఏటా దాదాపు 170 లక్షల టన్నుల మిల్లెట్స్?ని ఉత్పత్తి చేస్తుంది. 2017%--%-18 నుండి 2020%--%-21 సంవత్సరాల్లో సగటున 11 శాతం విస్తీర్ణంలోనే మిల్లెట్స్? పండిస్తున్నారు. ఇది మొత్తం ఆహార ఉత్పత్తుల్లో కేవలం 6 శాతం మాత్రమే. అయినా.. ఆసియాలోని మిల్లెట్స్ ప్రొడక్షన్?లో? 80 శాతం ఇండియాదే. అందులోనూ రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నాయి. మన దేశం 2021 -22లో 34.32 మిలియన్ యూఎస్ డాలర్ల విలువైన మిల్లెట్స్?ని ఎగుమతి చేసింది. 2020 - 21లో 26.97 మిలియన్ డాలర్లు, 2019 -20లో 28.5 మిలియన్ డాలర్ల విలువైన మిల్లెట్స్? ఎగుమతి చేసింది. ఇండియా నుంచి ఎక్కువగా యూఏఈ, నేపాల్, సౌదీ అరేబియా, లిబియా, ఒమన్, ఈజిప్ట్, ట్యునీషియా, యెమెన్, యూకే, అమెరికాలు దిగుమతి చేసుకుంటున్నాయి. అయితే.. ఇండోనేసియా, బెల్జియం, జపాన్, జర్మనీ, మెక్సికో, ఇటలీ, యూఎస్, ఇంగ్లాండ్, బ్రెజిల్, నెదర్లాండ్స్ దేశాలు ఇతర దేశాల నుంచి మిల్లెట్స్‌ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.

### అందానికి కూడా..

మిల్లెట్స్‌లో విటమిన్ -సి, ఇ ఉంటాయి. ఇవి నేచురల్ సన్‌స్క్రీన్‌లుగా పనిచేస్తాయి. ఎండవల్ల స్కిన్ దెబ్బతినకుండా, డల్‌గా, డార్క్‌గా మారకుండా కాపాడతాయి. కొత్త స్కిన్ సెల్స్ పుట్టేందుకు సాయం చేస్తాయి. అంతేకాదు.. మిల్లెట్స్ స్కిన్‌ని ఎప్పుడు హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. పొడిబారకుండా కాపాడతాయి. యాంటీ ఏజింగ్‌కు కూడా బాగా పనికొస్తాయి. వయసు మీద పడిందనడానికి సూచనలు.. నల్ల మచ్చలు, మొటిమలు, ముడతలు. అవి రాకుండా మిల్లెట్స్ స్కిన్‌ని కాపాడతాయి. రోజూ మిల్లెట్స్ తింటే జుట్టుకు కూడా బలం. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఇవి తలపై బ్లడ్ సర్క్యులేషన్‌ని పెంచుతాయి. దాని వల్ల జుట్టు వేగంగా పెరుగుతుంది.

### కొన్నేండ్ల నుంచి..

ఇప్పటికే కొన్నేండ్ల నుంచి మిల్లెట్స్?కు డిమాండ్? పెరుగుతూ వస్తోంది. కాకపోతే.. ఇదివరకు పల్లెల్లో ప్రజలే ఎక్కువగా వీటిని తినేవాళ్లు. ఇప్పుడు సిటీల్లో ఉండే ప్రజలు తినడానికి ఇష్టపడుతున్నారు. ఎందుకంటే.. ఇదివరకు ఇవి బియ్యం కంటే తక్కువ ధరకు దొరికేవి. కానీ.. ఇప్పుడు సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల దాదాపు చాలా రకాల మిల్లెట్స్? బియ్యం కంటే చాలా ఎక్కువ రేటు ఉన్నాయి. అందుకే ఆదాయం ఎక్కువగా ఉన్నవాళ్లే వీటిని తింటున్నారు. సాగు విస్తీర్ణం పెరిగి, ప్రొడక్షన్? పెరిగితే.. బియ్యం కంటే తక్కువ ధరకు దొరికే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే వీటికి మార్కెట్ కూడా బాగానే ఉంది. కొన్ని కంపెనీలు ఇప్పుడు ట్రెండ్? ఫాలో అవుతూ... రకరకాలుగా మార్కెట్ చేస్తున్నారు. ఉదాహరణకు బాజ్రా ఫ్లేక్స్, జొవార్ ఫ్లేక్స్, జొన్న పిండితో చేసిన పాన్‌కేక్ మిక్స్, రాగి, జోవర్ దోస మిక్స్, రాగితో చేసిన డెజర్ట్ మిక్స్ లాంటివి మార్కెట్?లో ఉన్నాయి. అందులోనూ కొన్ని బ్రాండ్‌లు "క్లీన్ లేబుల్ సర్టిఫికెట్", "వంద శాతం హెూల్‌గ్రెయిన్ సర్టిఫికెట్" తీసుకుని ప్రొడక్ట్స్‌ని మార్కెట్‌లోకి తెస్తున్నాయి.

### లాభాలెన్నో..

ప్రకృతి మనకు ప్రసాదించిన గొప్ప కానుకలు మిల్లెట్స్?. కానీ.. మనలో చాలామంది వాటిని పట్టించుకోవడంలేదు. అవి మన బాడీకి అనేక రకాల రోగాలను ఎదుర్కోవడంలో సాయం చేస్తాయి.

### అవసరమా?

మిల్లెట్స్? సాగును పెంచాల్సిన అవసరం ప్రపంచానికి ఎంతగానో ఉంది. ఎందుకంటే.. కొన్నేండ్ల నుంచి ప్రకృతి విపత్తులు ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గ్లోబల్? వార్మింగ్?, పెరుగుతున్న నీటి కొరత, తక్కువ సాగు భూమి, ఎక్కువ జనాభా లాంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియా... మిల్లెట్స్? సాగు తప్పనిసరిగా చేయాలని చెప్తున్నారు సైంటిస్ట్?లు. పైగా మన జనాభాలో 14 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ సమస్యను తీర్చే శక్తి మిల్లెట్స్?కు ఉందని ఎక్స్?పర్ట్స్? చెప్తున్నారు. మిల్లెట్స్? తినడం ఇండియన్స్?కి కొత్తేమీ కాదు. హరిత విప్లవానికి ముందు అందరూ ఇవే తిన్నారు. పైగా వీటితో అనేక రకాల సంప్రదాయ వంటకాలు చేసుకోవచ్చు. అంతెందుకు వీటితో రెడీ టు కుక్?, రెడీ టు ఈట్? ఫుడ్స్? కూడా అందుబాటులోకి తీసుకురావొచ్చు.

### మన దగ్గర పండించేవి...

ప్రపంచవ్యాప్తంగా ప్రాంతీయంగా పండే అనేక రకాల మిల్లెట్స్ ఉన్నాయి. మన దగ్గర మాత్రం ఎక్కువగా జొన్నలు (జొవార్), సజ్జలు (పెర్ల్ మిల్లెట్), రాగులు(ఫింగర్ మిల్లెట్), లిటిల్ మిల్లెట్ (చామలు), ఫాక్స్‌టైల్ మిల్లెట్ (కొర్రలు), ప్రోసో మిల్లెట్ (వరిగెలు), బార్న్యార్డ్ మిల్లెట్ (ఊదలు), కోడో మిల్లెట్(అరికలు) పండిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్?లో వీటి రేట్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. జొన్నలు, సజ్జలు, రాగుల రేట్లు కూడా పెరుగుతూ వస్తున్నాయి. 2017 - 18లో జొన్నల కనీస మద్దతు రేటు 1,725 రూపాయలు ఉండేది. 2022 - 23కి 2,990 రూపాయలకు పెరిగింది. అలాగే సజ్జల రేటు 1,425 నుంచి 2,350కి, రాగుల రేటు 1,900 నుంచి 3,578కి పెరిగాయి.

### మిల్లెట్ మిషన్

మిల్లెట్స్ సాగు విస్తీర్ణం, వినియోగం పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్లెట్స్ సాగును ప్రోత్సహిస్తోంది. మిల్లెట్స్? ప్రమోషన్ కోసం దేశంలోని కొన్ని సిటీల్లో మిల్లెట్ ఎక్స్‌పోలను ఏర్పాటు చేస్తున్నారు. తంజావూరులో ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ మిల్లెట్ ప్రాసెసింగ్ (ఐఎస్ఎంపీ)ని ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉంది. మిల్లెట్ మిషన్‌లో భాగంగా ఇండియాని గ్లోబల్ మిల్లెట్స్ హబ్‌గా మార్చాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. అంతేకాదు.. గతేడాది డిసెంబర్‌లో పార్లమెంట్‌లోని అఖిల పక్ష ఎంపీలకు మిల్లెట్స్ ఫుడ్‌తో లంచ్ ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జరిగే జీ%--% 20 సదస్సులో కూడా అన్ని రకాల ఫుడ్ వెరైటీలను మిల్లెట్స్?తోనే వండుతామని కేంద్ర మంత్రి జై శంకర్? చెప్పారు.

### బడ్జెట్‌లో

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023%--%24 వార్షిక బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యంగా వ్యవసాయం, రైతుల కోసం కొన్ని పథకాలను ప్రస్తావించారు. అందులో దేశ వ్యాప్తంగా రైతులను ఎట్రాక్ట్ చేసిన పథకం 'శ్రీ అన్న యోజన'. మిల్లెట్స్ సాగు విస్తీర్ణం, వాడకాన్ని ప్రోత్సహించేందుకు ఈ స్కీంని తీసుకొచ్చారు. ప్రసంగంలో మిల్లెట్స్‌ని 'శ్రీ అన్న' అన్నారు. అలా పలకడం వెనక ఉన్న కారణాన్ని తర్వాత మోదీ కర్నాటకలో ఒక బహిరంగ ర్యాలీలో చెప్పారు. కర్నాటకతోపాటు సౌత్ ఇండియాలోని కొన్ని ప్రాంతాల్లో మిల్లెట్స్?ని 'సిరి ధాన్యం' అని పిలుస్తారు. దాన్ని వ్యవహారికంలో 'శ్రీ ధాన్యం' కూడా అంటారు. అందుకే మిల్లెట్స్?ని 'శ్రీ అన్న' అని పిలుస్తున్నారు. అంతేకాదు 'శ్రీ అన్న' అంటే అన్ని ఆహార ధాన్యాల్లో అత్యుత్తమమైనది అనే అర్థం కూడా ఉందన్నారు. మిల్లెట్స్? రుచిగా ఉండడంతో పాటు వాటిలో పోషకాలు పుష్కలంగా ఉండడం వల్ల కర్ణాటకలో 'శ్రీ ధాన్యం' అని పిలుస్తున్నారని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.

### ఎన్నికల మేనిఫెస్టోలో

సెంట్రల్? గవర్నమెంట్ మిల్లెట్ మిషన్ తీసుకొచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మిల్లెట్స్ సాగు, వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కర్నాటకలో ఈ మధ్య జరిగిన ఎన్నికలప్పుడు బీజేపీ పార్టీ తన మేనిఫెస్టో విడుదల చేసింది. అందులో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి ప్రతి నెలా 5 కిలోల బియ్యంతో పాటు 5 కిలోల మిల్లెట్స్? అందిస్తామని చెప్పారు.

### ాయుధ బలగాలకు మిల్లెట్స్

కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సెంట్రల్ ఆర్మ్‌డ్‌పోలీస్ ఫోర్స్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్)కు పెట్టే భోజనంలో 30శాతం మిల్లెట్స్ అందించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఈ మధ్యే నిర్ణయం తీసుకుంది. అందుకోసం మిల్లెట్ బేస్‌డ్ మెనూను రెడీ చేయాలని బలగాలకు చెప్పింది.

### యూపీలో ప్రత్యేక పథకం

ఉత్తరప్రదేశ్ గవర్నమెంట్ కూడా మిల్లెట్స్‌ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఒక పథకాన్ని తీసుకొచ్చింది. "ఉత్తరప్రదేశ్ మిల్లెట్స్ రివైవల్ ప్రోగ్రామ్"లో భాగంగా రాష్ట్రంలోని 75 జిల్లాల్లో రైతులకు ప్రతి సంవత్సరం మిల్లెట్స్? విత్తనాల మినీ కిట్‌ను ఫ్రీగా ఇస్తారు. ఈ ఏడాది మొదలైన ఈ పథకం నాలుగేండ్ల వరకు కొనసాగుతుంది. అంతేకాకుండా ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తారు.

# మధుమేహం.. తెలిసీ తెలిసీ ఎందుకీ పొరపాట్లు?

తెలియకపోతే ఏమో అనుకోవచ్చు. తెలిసీ పొరపాట్లు చేస్తే? అశ్రద్ధ, అలసత్వం, నిర్లక్ష్యం అనే అనుకోవాలి. ఇప్పుడు మధుమేహం (డయాబిటిస్) విషయంలో ఇదే జరుగుతోంది. సరిదిద్దుకోకపోతే ముమ్మందు ఇబ్బందులు తప్పవు. అప్పుడు విచారిస్తే ఫలితమేమీ ఉండదు. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకున్నట్టే అవుతుంది. ప్రస్తుతం మధుమేహం (డయాబిటిస్) గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. చాలామందికి అంతో, ఇంతో తెలుసు. ఇప్పటివరకూ దీన్ని అదుపులో ఉంచుకోవటం తప్పించి, నయం చేసే మందు లేదనీ తెలుసు. మధుమేహంతో కలిగే చెడు పరిణామాలు, సమస్యలు.. వాటితో తలెత్తే అనర్థాలు సైతం తెలుసు. సమస్యలు వస్తే ఎంత ఖర్చవుతుందో, ఎన్ని ఇబ్బందులకు గురి అవుతారో తెలుసు. ఒక్కోసారి ప్రాణానికీ అపాయం ముంచుకొస్తుందనీ తెలుసు. ఇన్ని తెలిసినా మధుమేహం విషయంలో ఎన్నో పొరపాట్లు చేస్తున్నారు. వైద్యంలో, మందులు వేసుకోవటంలో ఎన్నెన్నో తప్పులు చేస్తున్నారు. ఎందుకిలా జరుగుతోంది? మనమంతా ఆలోచించాల్సిన సంగతి ఇది. పొరపాట్లు, అజాగ్రత్తలు జరగకుండా చూసుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలం. అప్పుడే మనకీ, మన కుటుంబానికీ, మన సమాజానికీ ఉపయోగపడగలం.

### అతిపెద్ద పొరపాటు

మధుమేహం గల చాలామందిలో ఒక పెద్ద పొరపాటు కనిపిస్తుంటుంది. వారికి షుగర్ వ్యాధి ఉందని తెలుసు. మాత్రలు వాడుతుంటారు లేదా మానేసి ఉంటారు. లేకపోతే మోతాదు తక్కువగా తీసుకుంటుంటారు. జ్వరానికో, దగ్గుకో, కాలు వాచిందనో డాక్టర్ దగ్గరికి వచ్చినప్పుడు జబ్బు ఉందని చెప్పరు. డాక్టర్ అడిగితే లేదంటారు. ఎప్పుడో చేసిన రక్త పరీక్ష రిపోర్టు చూపిస్తారు. అది నార్మల్‌గా ఉంటుంది. మళ్లీ పరీక్ష చేయించమంటే మొండికేస్తారు. మందులు రాయించుకొని వెళతారు. జబ్బు తగ్గదు. మళ్లీ అనుమానం వచ్చి అడిగితే మొన్న మీరు రిపోర్టు చూశారు కదా అంటారు. తరచి తరచి అడిగితే 'ఎప్పుడో ఉండేది, మాత్రలు వాడితే తగ్గిపోయింది' అని చెబుతారు. పైగా 'మీరు కూడా మొన్న లేదన్నారు కదా' అంటారు. ఇలాంటి ఇబ్బందికర సందర్భాలు తరచూ ఎదురవుతుంటాయి. ఏ సమస్య కోసం డాక్టర్ దగ్గరికి వెళ్లినా మధుమేహం గలవారు తమకు షుగర్ ఉందనే విషయాన్ని తప్పకుండా చెప్పాలి. ఇది అదుపులో లేకపోతే ఎన్నో అనర్థాలు తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి పొరపాటు అసలే చేయొద్దు. ఇప్పటి చిన్న కాలు వాపు లాంటి సమస్యే నిర్లక్ష్యం చేస్తే పెను ప్రమాదం తెచ్చిపెట్టొచ్చు.

### మూత్ర పరీక్ష ఎప్పుడు?

చాలామంది పొద్దున లేవగానే పోసే మొదటి మూత్రాన్ని పట్టి పరీక్ష కోసం ఇస్తుంటారు. ఇది అంత కచ్చితం కాదు. ఒకసారి మూత్రం పోసి, మళ్లీ అరగంట తర్వాత వచ్చే మూత్రాన్ని నమూనాగా తీసుకోవాలి. లేకపోతే టిఫిన్ గానీ భోజనం గానీ చేసిన రెండు గంటల తర్వాత పట్టిన మూత్రంలో షుగర్ పరీక్ష చేయించాలి. అయితే గమనించాల్సిన విషయం ఏంటంటే- మూత్రంలో షుగర్ ఉన్నంత మాత్రాన అది మధుమేహం కాదు. రక్త పరీక్షతోనే దీన్ని నిర్ధారించాలి. ఇది అతి ముఖ్యమైన విషయం.
కొన్నిసార్లు గర్భిణులు, పాలిచ్చే తల్లులకు.. విటమిన్ సి, యాంటీబయాటిక్స్, టెట్రాసైక్లిన్ మందులు వాడుతున్నప్పుడు, రీనల్ గ్లైకోజూరియా అనే జబ్బు ఉన్నప్పుడు మూత్రంలో గ్లూకోజు కనిపించొచ్చు. దీన్ని మధుమేహంగా భావించి చికిత్స చేస్తే గ్లూకోజు మరీ తక్కువకు పడిపోయే (హైపోగ్లైసీమియా) ప్రమాదముంది.

### రక్త పరీక్ష ఎప్పుడు?

రక్తంలో గ్లూకోజు పరీక్ష కొత్తేమీ కాదు. చాలామందికి తెలిసిన విషయమే. తరచూ చేయించుకుంటూనే ఉంటారు. అయినా పొరపాట్లు చేస్తుంటారు. పరగడుపున (ఫాస్టింగ్ బ్లడర్ షుగర్): ఇది కడుపు ఖాళీగా ఉన్నప్పుడు (రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ ఏమీ తినకుండా) చేసే పరీక్ష. దీన్ని ఉదయం 6 గంటల నుంచి 8 గంటల లోపు చేయించుకోవాలి. దీని ఫలితం 100 ఎంజీ/డీఎల్ దాటితే మధుమేహం ఉందేమోనని సందేహించాలి. కొందరు పొద్దున 10 గంటలకు వచ్చి లేచిన దగ్గరి నుంచి 'పచ్చి మంచినీళ్లు కూడా తాగలేదు. పరగడపు పరీక్ష చేయండి' అంటుంటారు. అప్పుడు తీసిన రక్తం ఫాస్టింగ్ అవ్వదు. ఎందుకంటే శరీరంలోని హార్మోన్లు విడుదలై, గ్లూకోజు మోతాదులను నియంత్రిస్తాయి. మనం ఉపవాసం చేసినా, లంఖణం ఉన్నా నీరసం, నిస్త్రాణ వచ్చి చనిపోయే స్థితికి వెళ్లకపోవటానికి కారణం ఇదే. భోజనం చేశాక (పోస్ట్ పాండియల్ బ్లడ్ షుగర్): భోజనం చేసిన 2 గంటల తర్వాత రక్తంలో గ్లూకోజు 140 ఎంజీ/డీఎల్ దాటకూడదు. ఇది 200 ఎంజీ/డీఎల్, అంతకన్నా మించితే మధుమేహం ఉన్నట్టే.
రోజులో ఎప్పుడైనా (ర్యాండమ్ బ్లడ్ షుగర్): తినటంతో నిమిత్తం లేకుండా ఏదో ఒక సమయంలో తీసిన రక్త నమూనాలో గ్లూకోజు 200 ఎంజీ/డీఎల్ దాటితే మధుమేహం ఉన్నట్టు. అయితే ఇది 160, 170 ఉన్నంత మాత్రాన షుగర్ లేనట్టు కాదు. నిర్ధారణ కోసం మరిన్ని పరీక్షలు అవసరం.
మూడు నెలల సగటు (హెచ్‌బీఏ1సీ): దీన్ని రోజులో ఎప్పుడైనా చేయించుకోవచ్చు. ఇందులో రక్తంలో మూడు నెలల సగటు గ్లూకోజు శాతం తెలుస్తుంది. సాధారణంగా ఇది 5.7% లోపు ఉండాలి. 6.5% దాటితే మధుమేహం ఉన్నట్టే. చికిత్స తీసుకుంటున్నప్పుడు 7.0% లోపు ఉండేట్టుగా చూసుకోవాలి.

### డాక్టర్లను మార్చటం కాదు

మధుమేహం ఉందని, మందులు వేసుకుంటూ ఉంటారు. కానీ గ్లూకోజు అదుపులో ఉండదు. దీంతో మందుల మోతాదు పెంచమనో, లేకపోతే మార్చమనో ఒత్తిడి చేస్తుంటారు. వారు చెప్పినట్టు చేయకపోతే డాక్టర్లను మార్చేస్తుంటారు. ఇందులో లోపం ఎక్కడుంది? కొంచెం సేపు ఆలోచిస్తే అసలు నిజం తెలుస్తుంది. మధుమేహం అదుపులోకి రావాలంటే మందులు ఒక్కటే వేసుకుంటే సరిపోదు. ఆహార, వ్యాయామ నియమాలనూ పాటించాలి. కానీ అంతా కేవలం మందుల మీదే ఆధారపడుతుంటారు.
ఆహారం విషయంలోనూ అంతా చెప్పేది ఒక్కటే. 'టీలో, కాఫీలో పంచదార వేసుకోవటం లేదు. కొంచెమే తింటున్నాను. అయినా షుగర్ కంట్రోల్‌లో లేదు' అనే. కొంచెమే తిన్నారు సరే. దాన్నుంచి లభించే కేలరీలు ఖర్చు కావటానికి ఏం చేశారు? కాఫీలో, టీలో పంచదార వేసుకోలేదు. మరి అందులో ఉన్న పాలలోని షుగర్ సంగతో?
ఇక వ్యాయామం దగ్గరికి వస్తే- 'రోజంతా ఆఫీసు పని, ఇంట్లో పని. కాసేపు రిలాక్స్ అవటానికి టీవీ, స్నేహితులతో కాలక్షేపం. వ్యాయామం చేయటానికి టైమ్ ఉండటం లేదు' అని చెబుతుంటారు. ఆరోగ్యం కోసం ఆ మాత్రం సమయం కేటాయించలేరా? అసలు రహస్యం బద్ధకం. శీతాకాలమైతే చలి. వేసవిలో ఉక్కపోత, నిద్రలేమి, నీరసం. వర్షాకాలమైతే వాన. ఏదో ఒక సాకు.
ఆహార నియమాలు, వ్యాయామం రెండింటినీ గాలికి వదిలేస్తారు. ఒక్క మందుల మీదే ఆధారపడుతుంటారు. కనీసం నడవటానికైనా సమయం కేటాయించకపోతే గ్లూకోజు ఎలా తగ్గుతుంది?

### మందులపై అనుమానాలు

మొదట్లో మందుల మీద బాగానే శ్రద్ధ పెడతారు. జాగ్రత్తగానే వేసుకుంటారు. మధ్యలో ఒకసారో, రెండు సార్లో మూత్ర, రక్త పరీక్షలు చేయించుకుంటారు. గ్లూకోజు కంట్రోల్‌లో ఉంటే తగ్గిపోయిందని భావిస్తారు. మాత్రలు తగ్గించుకుంటారు. ఇష్టమున్నట్టుగా తింటారు. 'ఏమండీ ఏమిటిది?' అని డాక్టర్ అడిగితే 'షుగర్ మాత్రలతో నీరసం వచ్చింది. షుగర్ డౌన్ అయ్యిందని డోస్ తగ్గించాను. తగ్గింది కదాని ఆహారం విషయంలో కాస్త పట్టు సడలించాను' అంటారు. ఇలాంటి పొరపాటు చేయొద్దు. మందులు వేసుకోవటం మూలంగానే గ్లూకోజు అదుపులోకి వచ్చిందని గుర్తించాలి. అది అలాగే కొనసాగాలంటే మందులు క్రమంగా వేసుకోవటం తప్పనిసరి. రక్తంలో గ్లూకోజు బాగా పడిపోవటం (హైపోగ్లైసీమియా) ప్రమాదకరమైన పరిణామమే. డాక్టర్లంతా దీని విషయంలో అప్రమత్తం చేస్తారు. చేయాలి కూడా. కానీ చమటలు పట్టాయనో, నీరసంగా ఉందనో చీటికిమాటికి మందుల మోతాదు తగ్గించటం, మానెయ్యటం పెద్ద తప్పు. ఈ రోజుల్లో గ్లూకోమీటర్లు తక్కువ ధరకే అందుబాటులోకి వచ్చాయి. వీటితో ఐదు సెకండ్లలోనే రక్తంలో గ్లూకోజు మోతాదు తెలుస్తుంది. ఒకవేళ బాగా తక్కువగా ఉన్నట్టయితే ఆరోజు మాత్ర మానేసి, కొద్దిగా పంచదార నోట్లో వేసుకోవాలి. మర్నాడు డాక్టర్‌ను కలిసి జరిగింది చెబితే, మందుల మోతాదు సరిచేస్తారు. అంతే తప్ప తమకు తామే ఏదో అనుకొని మందులను మానెయ్యొద్దు.

### కొత్త మందుల మీద మోజు

చాలామందికి కొత్త మందులన్నా, ఖరీదు మందులన్నా మోజు. ఖరీదైన మందులు రాయండి, ఫర్వాలేదు, వేసుకుంటాం అని డాక్టర్లను అడుగుతుంటారు. ఆర్భాటంగానే మొదలెడతారు. కనిపించినవారికల్లా 'అబ్బా.. ఏం మందండీ. చిటికెలో షుగర్ కంట్రోల్ అయ్యింది' అని చెబుతుంటారు. ఆ తర్వాత వాటిని కొనుక్కోలేక ఇబ్బంది పడుతుంటారు. పాత మందులను ఇష్టం లేక మూలకు పడేస్తారు. ఇక కథ మామూలే. మందు ఖరీదుని బట్టి కాదు. అవి పనిచేసే తీరును బట్టి అవసరమైన వాటిని డాక్టర్లు నిర్ణయిస్తారు. పక్కింటివారు వాడుతున్నారని కొని వేసుకోవటం సరికాదు.

### ఇన్సులిన్ అంటే భయం

అవసరాన్ని బట్టి ఇన్సులిన్ ఇంజెక్షన్ వాడాలని డాక్టర్ అనగానే 'వద్దండి, వద్దండి. ఇన్సులిన్ ఒకసారి మొదలెడితే జీవితాంతం వాడాలట కదా. జబ్బు బాగా ముదిరితేనే ఇన్సులిన్ ఇస్తారట కదా. కిడ్నీలు చెడిపోయినా ఇస్తారట కదా. అంటే నా పని అయిపోయినట్టేనా? అంత సీరియసా?' అని బెంబేలెత్తుతుంటారు. వీటిల్లో ఏదీ నిజం కాదు. అంతా కేవలం అపోహ, భ్రమ. కొన్నిసార్లు క్లోమగ్రంథికి విశ్రాంతి ఇవ్వటానికి, మాత్రలు పనిచేయనప్పుడు, గర్భిణులకు, సమస్యలు తలెత్తినప్పుడు ఇన్సులిన్ వాడాల్సిన అవసరముంటుంది. ఇన్సులిన్ వాడిన తర్వాత మాత్రలు పనిచేయవట కదా అన్న సందేహం వద్దు. అవసరమైనప్పుడు ఇన్సులిన్ వాడిన తర్వాత కూడా గ్లూకోజును అదుపులోకి తెచ్చే మాత్రలు వేసుకోవచ్చు.

# పాకిస్తాన్, ఇంగ్లాండ్, శ్రీలంక మధ్య వన్డే ముక్కోణపు సిరీస్.. షెడ్యూల్ ఇదే!




2027 వన్డే ప్రపంచ కప్‌కు సరిగ్గా మరో ఏడాది మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆతిథ్యంలో వన్డే ముక్కోణపు సిరీస్ ప్రారంభం కానుంది. అక్టోబర్ 18 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ టోర్నీలో పాకిస్థాన్, ఇంగ్లాండ్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. 2025లో ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌లతో టోర్నీ నిర్వహించిన తర్వాత పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న రెండో వన్డే ట్రై-సిరీస్ ఇది కావడం విశేషం. ఈ టూర్ ద్వారా ఇంగ్లాండ్ జట్టు ఏకంగా 2005 తర్వాత తొలిసారిగా పాక్ గడ్డపై వన్డే సిరీస్ ఆడబోతుండటంతో క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

పాకిస్థాన్: స్వదేశంలో జరుగుతుండటంతో పాక్ ఈ సిరీస్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. పేసర్ షాహీన్ షా అఫ్రిది కెప్టెన్‌గా జట్టును నడిపించనుండగా, బాబర్ ఆజమ్, ఫఖర్ జమాన్, రౌఫ్ వంటి స్టార్లతో టీమ్ బలంగా ఉంది.

ఇంగ్లాండ్: జూస్ బట్లర్, జోఫ్రా ఆర్చర్ లాంటి దిగ్గజాలు దూరమైనప్పటికీ, హ్యారీ బ్రూక్ సారథ్యంలో ఇంగ్లాండ్ అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఇటీవల భారత్‌ను, శ్రీలంకను వన్డేల్లో ఓడించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది.

శ్రీలంక: కుసల్ మెండిస్ నాయకత్వంలోని లంక జట్టు ఇటీవల పేలవ ప్రదర్శనలతో ఇబ్బంది పడుతోంది. 2027 వరల్డ్ కప్ రేసులో పుంజుకోవడానికి ఈ సిరీస్ వారికి మంచి అవకాశం.

**లైవ్ స్ట్రీమింగ్:**
భారతదేశంలోని క్రికెట్ అభిమానులు ఈ సిరీస్ మ్యాచ్‌లను (సోనీ స్పోర్ట్స్) ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించవచ్చు. అలాగే డిజిటల్ వీక్షకులు (సోనీ లివ్) యాప్ మరియు వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్ చూడవచ్చు.

**3 జట్ల పూర్తి వివరాలు:**
పాకిస్థాన్ జట్టు: షాహీన్ షా అఫ్రిది (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, సల్మాన్ అలీ ఆఘా, అరఫాత్ మిన్హాస్, బాబర్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ముహమ్మద్ ఘాజీ ఘోరీ (వికెట్ కీపర్), హారీస్ రౌఫ్, హసన్ నవాజ్, నసీమ్ షా, రజావుల్లా, సాద్ బేగ్ (వికెట్ కీపర్), సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్, సుఫియాన్ మోకిమ్.

ఇంగ్లాండ్ జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), గస్ అట్కిన్సన్, సోనీ బేకర్, టామ్ బాంటన్, జేమ్స్ కోల్స్, జోర్డాన్ కాక్స్, మేసన్ క్రేన్, హెన్రీ క్రోకోంబ్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, జో రూట్, జోష్ టంగ్.

శ్రీలంక జట్టు: కుసల్ మెండిస్ (కెప్టెన్), సహన్ అరచ్చిగే, దుష్మంత చమీర, సచిందు కొలోంబాగే, అవిష్క ఫెర్నాండో, అసిథ ఫెర్నాండో, జనిత్ లియనాగే, దిల్షాన్ మధుశంక, ఈషన్ మలింగ, కమిందు మెండిస్, కమిల్ మిషార, లహిరు ఉదార, పవన్ రత్నాయకే, దసున్ షానక, మహీష్ తీక్షణ, దునిత్ వెల్లలాగే.

# సీఎస్కే మెంటార్‌గా ధోనీ?.. జహీర్ ఖాన్ హెడ్ కోచ్‌గా రావడంపై అశ్విన్ కీలక వ్యాఖ్యలు





ఐపీఎల్ 2027 ముంగిట ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. దాదాపు 18 ఏళ్ల సుదీర్ఘ అనుబంధం తర్వాత హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు వీడ్కోలు పలికిన సీఎస్కే.. భారత మాజీ పేస్ దిగ్గజం జహీర్ ఖాన్‌ను తమ కొత్త హెడ్ కోచ్‌గా నియమించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా బౌలింగ్ కోచ్‌గా భారత మాజీ పేసర్ మోహిత్ శర్మ నియామకం దాదాపు ఖాయం కాగా, మైఖేల్ హస్సీ స్థానంలో కొత్త బ్యాటింగ్ కోచ్ కోసం వేట ప్రారంభించింది. ఈ క్రమంలో దిగ్గజ ప్లేయర్ ఎంఎస్ ధోనీ పాత్రపై, కొత్త కోచింగ్ స్టాఫ్‌పై టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

**ధోనీ రోల్, టీమ్ మెంటార్‌గా బెంచ్‌కే:**
మహేంద్ర సింగ్ ధోనీ ఇంకా రిటైర్మెంట్ ప్రకటించలేదు, కనీసం మరో ఒక సీజన్ ఆడతాడని అనుకుంటున్నప్పటికీ, మారిన కోచింగ్ వాతావరణంలో అతని పాత్రపై రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఆసక్తికర విశ్లేషణ చేశాడు. కొత్త కోచింగ్ స్టాఫ్‌తో ధోనీ, జహీర్ ఖాన్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ల మధ్య ఉండే సమీకరణాలు (ణఎఋఎఆఎం) చూడటం ఎంతో ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ఈ సీజన్‌లో ధోనీ బహుశా టీమ్ మెంటార్‌గా (ఝఎ వీవత్‌శీతీ) కొత్త బాధ్యతలు చేపట్టి, బెంచ్‌కే పరిమితమయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. అలాంటప్పుడు గైక్వాడ్ సలహాల కోసం కొత్త కోచ్ జహీర్ ఖాన్ వద్దకు వెళ్తాడా లేక మెంటార్ హోదాలో ఉండే ధోనీ వద్దకే వెళ్తాడా అనేది కీలకంగా మారిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

**ఫ్లెమింగ్ లేకపోవడం ఆశ్చర్యకరమే:**
మాజీ చెన్నై కోచ్ నిష్క్రమణపై కూడా అశ్విన్ మాట్లాడుతూ.. స్టీఫెన్ ఫ్లెమింగ్ ఎప్పుడూ ఎంఎస్ ధోనీ ఆలోచనలకు, శైలికి తగినట్లుగా తనను తాను మలుచుకున్నాడు (వీశీఎఱటఱవఎ ష్ట్రఱఎంవశ్రీట).. మహీ గ్లవ్స్‌లో సరిగ్గా సరిపోయే వేళ్లలా ఫ్లెమింగ్ ఉండేవాడు. జట్టు, కెప్టెన్ అవసరాలకు తగ్గట్లు సర్దుకుపోవడమే ఫ్లెమింగ్ నైజం.. అలాంటిది కొత్త కెప్టెన్‌తో రెండు మూడేళ్ల అనుబంధం తర్వాత కూడా ఫ్లెమింగ్ కోచ్‌గా కొనసాగకూడదని సీఎస్కే నిర్ణయించుకోవడం నన్ను నిజంగా ఆశ్చర్యపరిచిందని ఆర్. అశ్విన్ తెలిపాడు.

**2027లో రుతురాజ్ గైక్వాడ్‌కే కెప్టెన్సీ:**
ధోనీ గాయం: ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ గాయం కారణంగా ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. సీజన్ మధ్యలో పునరాగమనం చేస్తాడని భావించినా, ప్రాక్టీస్ మ్యాచ్‌లో మళ్లీ గాయపడటంతో బెంచ్‌కే పరిమితమయ్యాడు.

కొత్త కెప్టెన్: ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందే ధోనీ నుంచి కెప్టెన్సీ అందుకున్న రుతురాజ్ గైక్వాడ్ ఐపీఎల్ 2027లోనూ సీఎస్కే నయా కెప్టెన్‌గా కొనసాగడం ఖాయమైంది.

2023లో ధోనీ ఫుల్ టైమ్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడిన సీఎస్కే, ఆ తర్వాత 2024, 2025, 2026 సీజన్లలో లీగ్ దశలోనే నిష్క్రమించి ప్లేఆఫ్స్ చేరడంలో విఫలమైంది. దీంతో ధోనీ-ఫ్లెమింగ్ ఐదు ఐపీఎల్ టైటిళ్ల శకం ముగిసి జహీర్ ఖాన్ రూపంలో కొత్త శకం స్టార్ట్ అయింది.

# టాస్ గెలిచి బౌలింగ్ తీసుకున్న భారత్.. స్మృతి మంధాన కొత్త వ్యూహాలు!




భారత మహిళా క్రికెట్ జట్టు వర్సెస్ జింబాబ్వే మహిళల జట్టు మధ్య మూడు వన్డేల సిరీస్‌లోని తొలి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత సారథి స్మృతి మంధాన ముందుగా బౌలింగ్ తీసుకుంది. టీమిండియా కెప్టెన్ స్మృతి మంధాన మాట్లాడుతూ.. రాబోయే ఐసీసీ మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ సన్నాహకాల్లో భాగంగా, మంచు ప్రభావం ఎక్కువగా ఉండే రాత్రి సమయాల్లో ఛేజింగ్ చేసే అనుభవాన్ని సాధించడమే లక్ష్యంగా ముందుగా బౌలింగ్ తీసుకున్నట్లు స్మృతి వెల్లడించింది. కాగా రాబోయే టోర్నీలను దృష్టిలో పెట్టుకుని ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు (అరుంధతి రెడ్డి, నందని శర్మ, క్రాంతి గౌడ్) ఇద్దరు స్పిన్నర్ల (దీప్తి శర్మ, శ్రీ చరణి) లతో బరిలోకి దిగుతున్నట్లు తెలిపింది. షెఫాలీ వర్మ ఆరో బౌలింగ్ ఆప్షన్‌గా ఉండబోతున్నట్లు తెలిపింది.

జింబాబ్వే కెప్టెన్ జోసెఫిన్ ఎన్‌కోమో మాట్లాడుతూ.. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో సాధించిన చారిత్రాత్మక విజయం తమ జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొనింది. యువ ఆటగాళ్లు, అనుభవజ్ఞుల కలయికతో ఉన్న తమ జట్టు భారత్ లాంటి బలమైన జట్టుతో ఆడి మంచి ప్రదర్శన ఇచ్చేందుకు ఉత్సాహంగా ఉందని పేర్కొంది.

# హీరోలు చేస్తే లేని తప్పు హీరోయిన్లు అడిగితే తప్పా?





ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కొంత కాలంగా నటీనటుల పని గంటల పై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. షూటింగ్ సెట్స్‌లో నటీనటులు.. ముఖ్యంగా హీరోయిన్లు 8 గంటల షిఫ్ట్ వర్క్ డిమాండ్ చేయడంపై పరిశ్రమలో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో -దృశ్యం 3- సినిమాలో కీలక పాత్రలో నటించిన నటి ఇషితా దత్తా ఈ వివాదంపై స్పందించారు. స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణే మద్దతుగా నిలిచారు. -కల్కి 2898 AD- సీక్వెల్ ప్రాజెక్టుల నుంచి దీపికా పడుకోణే తప్పుకోవడానికి ఎనిమిది గంటల షిఫ్ట్ డిమాండ్ కూడా ఒక కారణమనే వార్తలు వచ్చాయి. దీనిపై ఇండస్ట్రీలో హాట్ డిబేట్ నడుస్తుండగా ఇషితా దత్తా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. షూటింగ్‌లో 8 గంటల షిఫ్ట్ కోరడం ఎంతమాత్రం అసమంజసమైన డిమాండ్ కాదన్నారు.-ఒక నటి ఎనిమిది గంటల షిఫ్ట్ కావాలని కోరినప్పుడు.. ప్రొడక్షన్ హౌస్ దానికి అంగీకరించకపోవడం వారి వ్యక్తిగత.. బిజినెస్ ఛాయిస్ కావచ్చు. ఆ డిమాండ్‌ను తప్పుగా చూపిస్తూ సదరు నటిని చిన్నచూపు చూడటం .. అవమా నించడం సరైన పద్ధతి కాదు. రోజుకు 12 నుండి 15 గంటలు పనిచేయడానికి సిద్ధంగా ఉండే నటీనటులు చాలామంది ఉండొచ్చు. కానీ తక్కువ సమయం కేటాయించాలనుకునే వారి నిర్ణయాన్ని తక్కువ చేసి మాట్లాడకూడద-న్నారు.తాను కూడా ఇద్దరు పిల్లలకు తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని ఇషితా దత్తా గుర్తుచేశారు. ఒక తల్లిగా మారిన తర్వాత కుటుంబం, పిల్లల పెంపకం , షూటింగ్ బాధ్యతలను బ్యాలెన్స్ చేయడం ఎంత కష్టమో అర్థమవు తుందన్నారు . ఒక బిడ్డకు జన్మనిచ్చినప్పుడే ఆ బాధ్యతల్లోని తీవ్రత .. శ్రమ ఏంటో తెలుస్తుంది. నాకు కూడా అంతటి డిమాండ్ చేసే స్థాయి ఉంటే? నేను కూడా ఖచ్చితంగా 8 గంటల షిఫ్ట్ డిమాండ్ చేసేదాన్ని. అయితే ప్రస్తు తానికి నేను ఆ స్థానంలో లేను- అని ఇషితా నిజాయితీగా వ్యాఖ్యానించారు. గతంలో దీపిక వర్కింగ్ అవర్స్ వివాదంపై ఇండస్ట్రీలోని పలువురు అగ్ర హీరోలు గత కొన్నేళ్లుగా రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే పనిచేస్తున్నారని.. కానీ వారి గురించి ఎవరూ ప్రశ్నించరని గుర్తుచేశారు. నటీనటుల శారీరక, మానసిక ఆరోగ్యం , మెరుగైన పని వాతావరణం కోసం తాను ఈ డిమాండ్ చేశానని తెలిపారు. ఇప్పటికే సోనాక్షి సిన్హా, కరీనా కపూర్, అనన్య పాండే, సబా ఆజాద్ వంటి పలువురు కథానాయికలు కూడా దీపికా డిమాండ్‌కు మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965